


## నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 17, ఆగస్టు 2026 16 పేజీలు





మెయిన్ కెనాల్ నిర్మాణంలోనే అంతులేని అవినీతి

ఏన్కూర్ లింక్ కెనాల్లో ఇరిగేషన్ పరువు కొట్టుకుపోయింది

# సీతారామ కాల్వలు.. సర్వ నాశనం

**ఏన్కూరు/ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకుంటున్న "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్" కాలువల నాణ్యతా భాగోతం వీధినపడింది. ఘట్టుమని పది రోజు లైనా పారని నీటి ఒరవడికి ప్రధాన కాలువ లైయింగ్ సర్వనాశనమైంది. ఏన్కూరు.. పల్లెవాడల మధ్యన మన తెలంగాణా నీటి పారుదల ఇంజనీర్ల అవినీతి గుట్టురట్టయింది. వేలకోట్ల ప్రజల డబ్బుతో నిర్మించిన కట్టడం నామరూపాల్లేకుండా ఓచోట కొట్టుకు పోయింది. ఈ కాలువలో గరిష్ఠంగా 9వేల క్యుసెక్కుల నీటి రవాణా ఉంటుంది. అంత ఒరవడికి తట్టుకుని కెనాల్ అంచులు కోతకు గురికాకుండా పటిష్టమైన సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాన్ని చేపడతారు. దాన్నే "లెయింగ్" అంటారనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్ప క్కర్లేదు. కాగా కమలాపురం నుంచి ఖమ్మం జిల్లాలోని అనేక రిజర్వాయర్లతో ఎన్ఎస్పి కాలువల ద్వారా గోదారి నీటిని అనుసంధానించేందుకు ఉద్దేశించిన ఈ ప్రధాన "ఏన్కూర్ లింక్ కెనాల్" నిలువునా నిర్వీర్యమైపోయింది.

- నాణ్యతా ప్రమాణాల గుట్టురట్టయింది
- తూతూమంత్రంగా మరమ్మతు చేసేందుకు ఇంజనీర్ల తంటాలు
- ఎక్కడివారక్కడే గుప్‌చుప్
- వామపక్షాల జోక్యంతో కాంట్రాక్టర్ల అదృశ్యం
- ట్రయల్‌రన్‌లోనే ధ్వంసమైతే ఈ ప్రాజెక్ట్ ఇంకెందుకు
- గొప్పలు చెప్పుకు తిరిగే పాలకులు ఇప్పుడేమంటారు
- అసలా లెయింగ్‌ని సరిచేయడంకూడా కష్టమేనంటున్నారు
- కేంద్ర జలవనరుల సంఘానికి గిరిజనుల ఫిర్యాదు
- "సిబిఐ" విచారణకు మాజీ మంత్రి జలగం డిమాండ్

## జాతీయ రహదారిపై పశువుల మృత్యు మకాం!





**రామవరం-కొత్తగూడెం మార్గంలో రాత్రివేళ మూగజీవుల సంచారం..**

**ప్రమాదాల ముప్పుతో వాహనదారుల బెంబేలెత్తింపు**

కొత్తగూడెం, ఆగష్టు 16 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే విజయవాడ-జగదల్పూర్ జాతీయ రహదారి ప్రమాదాలకు నిల యంగా మారుతోంది. ముఖ్యంగా కొత్త గూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో రాత్రి వేళల్లో పశువులు గుంపులుగా జాతీయ రహదారిపైకి




## విద్యార్థుల మధ్య ఘర్షణ

కారేపల్లి,ఆగస్టు16 ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిం చిన క్రమంలో పదవ తరగతి ఇంటర్ విద్యార్థుల మధ్య చెలరేగిన సంఘర్షణ చివరకు ఇరు వర్గాల విద్యార్థులు భాహిబాయిగా కొట్టుకోవడంతోపాటు ర్యాగింగ్ స్థాయి పరాకాష్టకు చేరుకుంది. ఇంకోసారి మా సీనియర్



విద్యార్థులతో పెట్టుకుంటే ఈపులు పగులుతాయి అంటూ పదవ తరగతి విద్యార్థులకు సమావేశం నిర్వహించి

- పదవ తరగతి విద్యార్థులను చితకబాదిన ఇంటర్ విద్యార్థులు
- అడ్డుపడిన విద్యార్థులచే టీచరుకు దేహశుద్ధి
- సమన్వయ పరచడంలో విఫలమైన ఉపాధ్యాయులు

# బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు16:



బంజారాల కట్టుబొట్టు సంస్కృతి సాంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తున్నది. బయ్యారం మండల కేంద్రంలో తీజ్ పండుగను తీజ్ ఉత్సవ కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి చైర్మన్ ఆంగోతు బిందు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తీజ్ పండుగ అనేది గిరిజనుల సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రకృతి పండుగ అని పేర్కొన్నారు.ముఖ్యంగా పెండ్లి కాని లంబాడి యువతులు ఈ పండుగను ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ తీజ్ పండుగలో గోధుమలను బుట్టల్లో చల్లి, వాటికి నీళ్ల పోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. సేవాలాల్ మహారాజ్,మేరమ్మా యాడిని ఆరాధిస్తూ ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. బంజారా సమాజం యొక్క సంస్కృతి, ఆచారాలు,సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో తీజ్ పండుగకు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు,అజ్మీర రూప్లా, భూక్య రవి నాయక్,జరుపుల శ్రీను, భూక్య రమేష్,కిషన్,గోపాల్,ఎంఈఓ లక్ష్మణ్,బాల్య తండా సర్పంచ్ అజ్మీర దేవోజీ,రాంబాబు,నరేష్, రాందాస్,చిన్న ప్రసాద్,మహిళలు,యువతులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన తొడేళ్లగూడెం భక్త జనం

### -ఘనంగా మొదలైన శ్రావణమాసం బోనాలు

డోర్నకల్ ఆగస్టు 16: ప్రభాతవార్త:



శ్రావణమాసం మొదటి ఆదివారం బోనాలు పండుగ ప్రారంభమైంది . ఎన్నో సంవత్సరాల నుంచి శ్రావణమాసం మొట్ట మొదటి బోనాలను ఆచారంగా తరతరాల నుండి ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం.



డోర్నకల్ మండలం తొడేళ్ల గూడెం గ్రామం లో బోనాల వేడుక విశేషంగా ఆకట్టుకుంది. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళా భక్తులు ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు చేసి జల బిందెలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు . అనంతరం సాంప్రదాయంగా మట్టి కుండలో అమ్మవారికి నైవేద్యం వండుకుని బోనాలు ఎత్తుకొని గుడి దగ్గరికి వచ్చి అమ్మవారికి సమర్పించారు. అంబేద్కర్ కాలనీలో భక్తులు పెద్ద ఎత్తున ముత్యాలమ్మ గుడి వద్దకు బోనామెత్తి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి వెంకన్న, గుద్దేటి ఉపేందర్, గుద్దేటి రమేష్ బాబు, అర్జున్ రావు, గోపాల్ , వెంకటేష్ , మందుల వెంకన్న, బాబు, రాజేష్, ప్రభాకర్,అశోక్ , కోటయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు .

## 9వ వార్డు గుండ్లబోడు తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు16,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు గుండ్లబోడు తండాలో తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సేవాలాల్ వెంకన్న నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, కన్నె పిల్లలు మంచి భర్త రావాలని,పంటలు బాగా పండాలని,తండా ప్రజలు సంతోషముగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రకృతిని, మెరమ యాడి, సేవా లాల్ మహారాజ్ లను కొలిచే పండుగ తీజ్ అన్నారు. బంజారా పండుగకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని,ఇది అన్నా చెల్లెల ప్రేమకు ప్రతీక అన్నారు. తీజ్ నిమజ్జనం రోజు చెల్లెలి కాళ్ళు కడిగి ఆ నీటిని అన్నలు,తమ్ముళ్ళు నెత్తిన పోసుకొనే గొప్ప సాంప్రదాయ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ మోతీలాల్ నాయక్, బహుజన పూజారుల,శివ శక్తుల సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బాబూరావు నాయక్ ,మహిళా సేన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ధరావత్ స్వాతి బాయి, బన్సీలాల్ లాల్ నాయక్, మానుకోట మండల అధ్యక్షులు డాక్టర్ బోడ రమేష్ నాయక్ ,రవి నాయక్,శ్రీను నాయక్,వంశీ నాయక్,చంద్రు నాయక్,లాలు నాయక్,సంజీవ నాయక్, లింగన్న నాయక్, దల్‌సింగ్ నాయక్,చిన్నారులు మహిళలు తండావాసులు పాల్గొన్నారు.

## ఐలయ్యకు వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు

గార్ల,ఆగస్టు16,ప్రభాతవార్త:



గార్లమండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, కవి, రచయిత పంజాల ఐలయ్య వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు 2026 అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆనందలహరి సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. సాహిత్య రంగంలో ఐలయ్య చేస్తున్న కృషికి గాను జాతీయ సమైక్యత పురస్కారానికి ఎంపిక చేశారు. వందే భారత్ మూవీ డైరెక్టర్ మల్లం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహా రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ,వంశి ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ సినీ నటులు జెన్నీ, ఏసిపి నరేష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా జాతీయ సమైక్యత పురస్కారాన్ని అందజేశారు. అవార్డుతోపాటు ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు అందుకున్నందుకు గాను స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రముఖులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, చిన్న నాటి మిత్రులు, పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## గాయపడ్డ మిత్రుడికి స్నేహితుల ఆర్థిక సహాయం

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు 16: బయ్యారం మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన షేక్ పెద్దమీరా సెంట్రింగ్ పని చేస్తున్న సమయంలో బిల్డింగ్ నుండి జారిపడి తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న మహబూబాబాద్ కు చెందిన స్నేహితులు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. సహాయం చేసిన ప్రతి ఒక్క దాతకు షేక్ పెద్దమీరా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మదార్, రాజ్ కుమార్, భరత్ కుమార్,రమేష్, బయ్యారం రెండవ వార్డ్ మెంబర్ జానీమియా,కాంగ్రెస్ నాయకులు బాషా,ఎం.ఎల్ పార్టీ నాయకులు మదార్,మీరా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రావణమాస బోనాలు

దుమ్ముగూడెం, ఆగస్టు 16 (ప్రభాతవార్త):



దుమ్ముగూడెం మండల పరిధిలోని కె.లక్ష్మీపురం గ్రామంలో శ్రావణమాస బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలు, మేళ తాళాలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల వేడుకలను గ్రామస్తులు ఐకమత్యంతో నిర్వహించారు.

## ఘనంగా శ్రీ ముత్యాలమ్మ బోనాల పర్వదినం

మరిపెడ, ఆగస్టు 16:(ప్రభాత వార్త );

మరిపెడ పట్టణంలో ఆదివారం శ్రీ ముత్యాలమ్మ బోనాల పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్‌తో కలిసి మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ పీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముత్యాలమ్మ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఐలమల్లు, టౌన్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్, కౌన్సిలర్లు మెరుగు రాము, జాటోతు సురేష్, గంట్ల గౌతమ్ రెడ్డి, పానుగోతు రాములు, కోఆప్షన్ సభ్యులు షేక్ అజీజ్, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మహ్మద్ అఫ్సర్, గంధసిరి భిక్షపతి, అనుముల సుధాకర్, వెర్మరెడ్డి వెంకట్ రెడ్డి, మెంచు అశోక్, తాడూరి రమేష్, కొండి మధు, లచ్చిరామ్, అనంతగిరి శ్రీను, గుండగాని వేణు, యాకుబ్ పాషా, సయ్యద్ సర్వర్, కారంపూడి ఉపేందర్, లెజెండ్ పరశురాం, సైదులు, రామస్వామి, రాచకొండ రామచంద్రయ్య, గంధసిరి సోమన్న, రామగిరి సత్యనారాయణ, బల్లెం రవి, అనుముల కృష్ణ ప్రసాద్, వీరచారి, పుల్లా చారి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధానాచార్యులకు నివాళి

మరిపెడ, ఆగస్టు 16:(ప్రభాత వార్త ):మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మాకుల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రధానాచార్యులు, ఆలయ అనువంశిక మాజీ చైర్మన్, వైష్ణవ పాంచరాత్ర ఆగమ పండితులు నల్లాన్ చక్రవర్తుల రామానుజాచార్యులు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఆయన చిత్రపటానికి మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, సీనియర్ నాయకులు రామడుగు అచ్యుత్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామానుజాచార్యుల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, హతిరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ పండుగ

గార్ల, ఆగస్టు16,ప్రభాతవార్త:తీజ్ పండుగను పురస్కరించుకొని మండలంలోనిచిన్న కిష్టాపురం గ్రామపంచాయతీ దేశ్య తండాలో గత తొమ్మిది రోజులుగా ఘనమైన తీజ్ వేడుకలు జరుపుకొని ఆదివారం నిమజ్జనం కొరకు ముస్తాబు చేస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని పెళ్ళికాని యువతీ యువకులకు మంచి సంబంధాలు దొరకాలని ప్రపంచ శాంతి కోరుతూ పాడిపంటలు పండాలని లంబాడి గిరిజనులు దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

# విద్యార్థుల మధ్య ఘర్షణ

**పదవ తరగతి విద్యార్థులను చితకబాదిన ఇంటర్ విద్యార్థులు**

**అడ్డుపడిన విద్యార్థులచే టీచరుకు దేహశుద్ధి**

**సమన్వయ పరచడంలో విఫలమైన ఉపాధ్యాయులు**

కారేపల్లి, ఆగస్టు16 ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన క్రమంలో పదవ తరగతి ఇంటర్ విద్యార్థుల మధ్య చెలరేగిన సంఘర్షణ చివరకు ఇరు వర్గాల విద్యార్థులు భాహిబాయిగా కొట్టుకోవడంతోపాటు ర్యాగింగ్ స్థాయి పరాకాష్టకు చేరుకుంది. ఇంకోసారి మా సీనియర్ విద్యార్థులతో పెట్టుకుంటే ఈపులు పగులుతాయి అంటూ పదవ తరగతి విద్యార్థులకు సమావేశం నిర్వహించి బెదిరించడంతోపాటు విద్యార్థులపై ఇంటర్



విద్యార్థులు దాడికి దిగడంతో ప్రాణ భయంతో హాస్టల్ నుంచి పారిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో విద్యార్థులు తలదాచుకున్న సంఘటన సింగరేణి మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని గాంధీనగరం గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలలో



విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. అయితే వాలీబాల్, ఖోఖోలో ఇంటర్మీడియట్, కబడ్డీలలో పదవ తరగతి విద్యార్థులు గెలుపొందారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు కబడ్డీలో గెలుపొందిన ఆనందంతో వేడుకలు చేసుకున్నారు. అదంతా చూసి తట్టుకోలేని ఇంటర్మీడియట్ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను అర్ధరాత్రి గదిలోకి తీసుకువెళ్లి ర్యాగింగ్ కు పాల్పడ్డారు. ఖోఖోలో మా సంగతి తెలిసింది కదా ఇంకోసారి మాతో పెట్టుకుంటే ఈపులు పగులుతాయని మీటింగ్ పెట్టి మరి ఇంటర్ విద్యార్థులు టెన్త్ విద్యార్థులకు వార్నింగ్ ఇచ్చారు. అంతేకాక మీరు జూనియర్లు మా మీదే మీరు తిరగబడతారా అని బట్టలు విప్పేసి కిందికి వెళ్ళండి అని చెప్పగా మేము ఎందుకు అలా చేయాలని ప్రశ్నించడంతో ఒక్కసారిగా పదవ తరగతి విద్యార్థులపై దాడికి దిగారు. భయాందోళనకు గురైన 10వ తరగతి విద్యార్థులు స్టడీ అవర్ లో ఉన్న నైట్ డ్యూటీ ఉపాధ్యాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో విద్యార్థుల మధ్య వివాదాన్ని సమన్వయ పరుద్దామని అడ్డుకోగా సదరు టీచర్ కు దేహశుద్ధి



చేయడంతో పాటు వంట మనిషి ఆపుదామని రాగా విద్యార్థులను ఆమెను గెంటివేశారు. అంతటితో ఆగని ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి స్టూడెంట్స్ ని కళాశాల ప్రాంగణంలో పరిగెత్తిస్తూ దొరికిన వాడిని దొరికినట్లు చితక బాదారు. ప్రాణ భయంతో విద్యార్థులు రాత్రంతా రైల్వే స్టేషన్, సమీప అటవీ ప్రాంతంలో ఉన్న 10వ తరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు ఫోన్ చేసి వివరించారు. తల్లిదండ్రుల విషయాన్ని ఉపాధ్యాయులకు తెలపడంతో రాత్రి విద్యార్థులను హాస్టల్కు తీసుకువచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన రాత్రి 10:30గం నుండి తెల్లవారుజామున మూడు గంటల వరకు కొనసాగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు కళాశాలకు వచ్చి ఇరు వర్గాల విద్యార్థులను సముదాయించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న (కళాశాల )పాఠశాల ప్రిన్సిపల్ పై ఉన్నత అధికారులు దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా గతంలో సైతం ఇలాంటి సంఘటనలే జరిగినప్పటికీ యాజమాన్యంలో మార్పు ఏ మాత్రం కనిపించడం లేదని తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా సంఘటనపై పూర్తి విచారణ చేసి విచారణలో దోషులుగా నిర్ధారణ జరిగితే బాధ్యులైన విద్యార్థులను టీసీ ఇచ్చి పంపిస్తామని అన్నారు.

# ఘనంగా తీజ్ వేడుకలు ప్రారంభం

కొత్తగూడెం, ఆగస్టు 16 ప్రభాతవార్త:

బంజారాల పండుగల్లో ఒకటనైన తీజ్ వేడుకలను బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న వేడుకలను శనివారం రాత్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో మొదలుపెట్టారు. వేడుకల్లో భాగంగా బంజారా సాధువు మంగుత్తు సాధుతో పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటిరోజు వివాహం కాని బంజారా యువతులు బుట్టల్లో మట్టి నింపి, గోధుమలు, శనగలు పోసి (తీజ్ బోయేరో) పందిరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బానోత్ వీరునాయక్ మాట్లాడుతూ బంజారాల ఆచారాలను పాటిస్తూ, సంస్కృతి,



సాంప్రదాయాలను గౌరవిస్తూ వాటికి అనుగుణంగా తీజ్ వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 23వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రగతి మైదానంలో జేఏసీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ ఒక్కరిని ఈ వేడుకల్లో భాగస్వాములను చేయడమే తమ ఉద్దేశ్యమని అన్నారు. ఈ సందర్భంగా బంజారాల పాటలకు యువతీ యువకులు, చిన్నపిల్లలు, మహిళలు నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు.



రెండవ రోజైన ఆదివారం సైతం వేడుకల్లో భాగంగా ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం మార్కెట్ చైర్మన్ బానోత్ లాలసింగ్, గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్, జేఏసీ జిల్లా నాయకులు ధరావత్ కాన్షీరామ్, గుగులోత్ శంకర్. బానోత్ రమేష్, గుగులోత్ చందర్, గుగులోత్ భద్రు, గుగులోత్ వినోద్, జాటోత్ భరత్, హరి, బిక్కులాల్, జె.బి. బాలు, ధరావత్ సురేష్, రమేష్, కిషన్, జయరాం, ప్రశాంతినగర్ సర్పంచ్ అజ్మీరా లైలా, మాజీ సర్పంచ్ బానోత్ వశ్యా, జానికి.. ఆమని. మహిళా నాయకురాళ్లు, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, ఘంసీ, రుక్మిణి, శేవరీ సుజాత. లక్ష్మి. వరలక్ష్మి. మేఘన. ఇందు. శ్రావణి. తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

చంద్రుగొండ ప్రభాతవార్త

ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. మద్దుకూరు గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్, లో పిల్లలకు విద్య పాటు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గో ఇండియా ట్రస్ట్ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను గ్రామ సర్పంచ్ కోడెం కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె చేతుల మీదుగా



అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పిల్లలందరూ కల్మషం లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. మన దేశంలో అందరూ ఐక్యంగా సమానత్వంగా ఉన్నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అన్నారు. గో ఇండియా ట్రస్టు ద్వారా జరుగుతున్న ఇంత మంచి కార్యక్రమం పిల్లల భవిష్యత్తుపై వారు చూపిస్తున్న చొరవకు ఆమె ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ ట్యూషన్ సెంటర్ ద్వారా పిల్లలలో చాలా మార్పు కనిపిస్తుందని, అలాగే ట్రస్ట్ నిర్వాహకులైన రామకృష్ణ కృష్ణవేణి దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడెం రాంబాబు, వీరా రావు (ఆర్ఎంపి), గోపాల్ రావు, సారమ్మ, పంకు నాగరాజు, పద్దం నాగరాజు, మణి, పిల్లలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు



# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలో పడి వ్యక్తి గల్లంతు

చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామపంచాయతీకి చెందిన కుర్సం కృష్ణ వయసు 50 సంవత్సరాలు అనే వ్యక్తి మద్దుకూరు గ్రామ శివారులో ఉన్న సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలో ప్రమాదవస్తు జారి పడిపోయాడు, గ్రామస్తులు హుటాహుటిన కాలువ వద్దకు వెళ్లి గాలింపు చర్యలు చేపట్టిన అతని ఆచూకీ లభ్యం కాలేదు, అలాగే గోదావరి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పాటు చీకటి పడటంతో గాలింపు చర్యలకు ఆటంకం కలుగుతుంది . కుర్స కృష్ణ ఆచూకీ లభ్యం కావడం లేదు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే కలగజేసుకొని అదృశ్యమైన వ్యక్తిని త్వరగా గుర్తించాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# నా జీవితం ప్రజాసేవకే అంకితం :కొత్వాల



పాల్వంచ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త:

తన జీవితం ప్రజాసేవకే అంకితమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయం అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన పలువురు కార్పొరేటర్లు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు, కొత్వాల ను శాలు వా, బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కొత్వాల మాట్లాడు తూ... తన జీవితాంతం వరకు ప్రజాసేవ చేస్తానన్నారు. తనకు సహకరి స్తున్న అన్ని వర్గాల ప్రజలకు, అధికారులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు రావి రాంబాబు, కొత్వాల విమలాదేవి, పైడిపల్లి జయలక్ష్మీ, డాక్టర్ బీఎస్ రావు, కె. కె. శ్రీను, హోలీ శ్రీను, సీరం సుగుణ, దంతేబోయిన నరేష్, చెరుకు భాగ్యలక్ష్మి, దావుద్, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, కొత్వాల సత్యనారాయణ, యర్రంశెట్టి ముత్తయ్య, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, కొండం వెంకన్న, పరమేశ్ యాదవ్, చీకటి కార్తీక్, వై. వెంకటేశ్వర రావు(వై.వి), ఎస్.ఎ. జలీల్, సాదం రామకృష్ణ, మండే వీరహనుమంత రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము, పాల్వంచ సొసైటీ వైస్ ఛైర్మన్ కాంపెల్లి కనకేష్, ఏనుగుల అర్జున్ రావు, భువన సుందర్ రెడ్డి, ఎస్.వి.ఆర్.కె ఆచార్యులు, చింతా నాగరాజు, శాంతి వర్ధన్, యాకూబ్, చిన్న పండు, నరహరి, దొప్పలపూడి సురేష్, నల్లమల్ల సత్యం, పులి సత్యనారాయణ, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు గంధం నరసింహారావు, దున్నపోతుల రవి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను ఒక్కటి ఒక్కటిగా పరిష్కరిస్తున్నారని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ ఎస్.కె. జలీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ శ్రీనివాస్ ను పట్టు శాలువాతో సన్మానించారు. ప్రతి మంగళవారం సంత ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా, ఎప్పటికప్పుడు వీధిలైట్లను ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారన్నారు.

## నేడు దుమ్ముగూడెంలో ప్రజావాణి

**దుమ్ముగూడెం,ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రారంభించనున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్‌రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు ఆయన ప్రజలకు తెలిపారు.

## ఆలయంలో నిత్య కళ్యాణం



**యాదగిరిగుట్ట ఆగస్టు 16 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో ఆది వారం స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ఘనంగా నిత్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృతాలతో అభిషే కించి, పట్టు వస్త్రాలను ధరింపజేసి,వివిధ రకాల



పుష్పమాలికలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింపజేసి వేదమంత్రాలతో కళ్యాణాన్ని ప్రారంభించారు. కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామి అమ్మవార్లకు ఎదురుగ సుదర్శనం, నారసింహం, మహాలక్ష్మి తదితర హోమం క్రియలు చేశారు.కళ్యాణం అనంతరం ప్రత్యేక సేవలు ఆదిష్టింపజేసి మంగళ వాయిద్యాలతో ఆలయ తిరుమల వీధులలో ఊరేగించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర ఆచార్యులు, మాధవా చార్యులు, శ్రీధరాచార్యులు, వేద పండితులు,అర్చకులు అధికారులు వాసం వెంకటేష్ , నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్ది.... రోజుల కొద్దీ





**యాదగిరిగుట్ట ఆగస్టు 16 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవ స్థానంలో ఆదివారం సంద ర్భంగా సెలవు దినం పురస్క రించుకొని భక్తుల రద్దీ అనూహ్యంగా పెరి గింది. గత మూడు రోజు లుగా వరుస సెలవు లు రావడంతో యాదాద్రి దేవ స్థానం లో భక్తుల రద్దీ సైతం అలాగే పెరుగుతుంది. ఆలయ పరిసరాలు, ప్రసాద విక్రయశాల, క్యూలైన్లు, గర్భాలయము తదితర ఆలయ ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. స్వామి అమ్మ వార్ల దర్శనానికి సుమారు 6గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మ వార్లను సుమారు 85 వేల మంది దర్శించుకున్న ట్టు దేవస్థానం అధికారులు



ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల రద్దీ కోలహాలమే కనిపించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం అధికారులు ప్రత్యేకమైన ఏర్పాటు చేయడం చేశారు.వాహనాల పార్కింగ్లో వాహనాలు నిండిపోవడం తో స్థలం లేకుండా పోయిందని భక్తులు తమ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తికమక పడ్డారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి

### -ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

### -ఎంపీడీవో జమలారెడ్డి

**బూర్గంపహాడ్,ఆగస్టు 16 (ప్రభాతవార్త):**



మండల ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.4 మేరకు బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. జమలారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇకపై ప్రతి సోమవారం ఇదే సమయానికి ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, ప్రభుత్వ సేవలకు సంబంధించిన దరఖాస్తులు, వినతిపత్రాలను ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా అధికారులకు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజల నుంచి అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతారని వివరించారు.ప్రజావాణికి మండల స్థాయిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత ఆధారాలతో కూడిన వినతిపత్రాలను నిర్ణీత సమయంలో సమర్పించాలని కోరారు.ప్రజల సమస్యలను ప్రజల వద్దనే విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జపాన్ పర్యటనకు వెళ్లే బృందంలో దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు ఎంపిక

### పెద్దపాడు ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్‌ను ఎంపిక

**దుమ్ముగూడెం,ఆగస్టు 16 (ప్రభాతవార్త):**



విదేశాల్లో ఉన్న విద్యా విధానం వాటి గొప్పదనం ప్రత్యేకతలు తెలుసుకునేందుకు ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కొంతమంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి అందులో నాలుగు బ్యాచులుగా విభజించి విదేశాలైన ఫిన్లాండ్, జపాన్, సింగపూర్, వియత్నాం తదితర దేశాలలో పర్యటించేందుకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. మొదటి బ్యాచ్ ఫిన్లాండ్ వెళ్లి అక్కడ విద్యా విధానాన్ని అధ్యయనం చేసింది. ఇదిలా ఉండగా రెండో బ్యాచ్‌లో 29 మంది ఉపాధ్యాయులను రాష్ట్ర విద్యాశాఖ ఎంపిక చేసి జపాన్ దేశంలో పర్యటించేందుకు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ యోగితారాణా పర్యవేక్షణలో ఈ బృందం విదేశాల్లో పర్యటించి అక్కడ విద్య విధానాన్ని అధ్యయనం చేయనుంది. ఇదిలా ఉండగా రెండవ బ్యాచ్ సెప్టెంబర్ ఐదు నుండి 12వ తేదీ వరకు జపాన్‌లో పర్యటించనుంది. జపాన్లో పర్యటించే బృందంలో దుమ్ముగూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీలో నున్న పెదపాడు ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్‌ను రాష్ట్ర విద్యాశాఖ ఎంపిక చేసింది. విదేశాల్లో పర్యటించి అక్కడ విద్యా విధానాన్ని అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కేడర్‌లో ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి పంపిస్తుంది. అందులో పీజీ హెచ్‌ఎం కేడర్ స్కూల్ అసిస్టెంట్ క్రీడలు ఎస్ జి టి తదితర కేడర్‌లో ఉన్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి పంపించనుంది. ఎస్‌జిటి కేడర్‌లో రాష్ట్రంలోనే రెండో బ్యాచలో ఏకైక ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్‌కుమార్ ఎంపిక అవడం గమనార్హం. విదేశాల్లో పర్యటించిన ఈ బృందాలు అక్కడ విద్యా విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా ఏ విధంగా ఆచరిస్తే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యా విధానం అభివృద్ధి చెందుతుంది. తదితర అంశాలపై రాష్ట్ర విద్యా శాఖకు నివేదికలు సమర్పించనున్నారు. జపాన్ పర్యటనకు వెళ్లే బృందంలో దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు ఎంపికవడం పట్ల పలువురు తోటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు అభినందించాయి.




## చిన్న అరుణాచల క్షేత్రం ద్వారా ఆర్థిక సహాయం అందజేత





**దుమ్ముగూడెం,ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

మణుగూరుకు చెందిన సంపంగి సంతోష్ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్ చిన్న గాయం అవటం షుగర్ ఉండటం వలన సగం కాలును వైద్యుడు తొలగించడం వల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబానికి శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ అష్టాదశ శక్తిపీఠ క్షేత్రం చిన్న అరుణాచలం తరఫున వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3000/- ఆర్థిక సహాయాన్ని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

**-విద్యార్థికి స్కాలర్షిప్ అందజేత :**

ఇంటర్లో 965 మార్కులతో మంచి ప్రతిభను చూపించి ఇంజనీరింగ్ విభాగంలో కాలేజీలో జాయిన్ అయ్యాక తండ్రి లేకపోవడం ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉన్న భద్రాచలంకు చెందిన ఆర్య వర్ధన్ అనే విద్యార్థికి విద్యా దీవెన కింద రూ.5000/- స్కాలర్షిప్‌ను చిన్న అరుణాచల క్షేత్రం తరపున ఆదివారం అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని చిన్న అరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆలయం వద్ద విద్యార్థి కుటుంబానికి అందించారు. భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శివనాగస్వామి ఆ విద్యార్థికి తెలిపారు.

## గోదాదేవి సమేత రంగనాథస్వామి నూతన విగ్రహాలకు పూజలు





**దుమ్ముగూడెం,ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

దుమ్ముగూడెం మండల కేంద్రం దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన ఉన్న శ్రీ ఆత్మరామచంద్రస్వామి వారి ఆలయంలో నూతన గోదాదేవి సమేత రంగనాథస్వామి వారి విగ్రహాలు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, బాణాసంచాతో ఊరేగింపుగా ఆదివారం తీసుకువచ్చారు. ప్రతి ఇంటి ముందు నిండు బింది నీళ్లతో శుద్ధిచేస్తూ రామాలయ ఆలయ ప్రాంగణంలోకి నూతన విగ్రహాలను తీసుకొని వచ్చి ధన్యాధివాసాన్ని నిర్వహిస్తున్నారు. స్వామివారికి,అమ్మవారికి భక్తులు ధాన్యం పోసి ధాన్యంలో నిద్రలోకి ప్రవేశింప చేశారు.ఏకాదశి రోజు ఆదివారం తెల్లవారుజామున 5.30 నిమిషాల నుండి గోదాదేవి సమేత రంగనాథస్వామి వారికి గణపతి పూజ, పుణ్యహవచనం,సంప్రోక్షణ,జలాభిషేకం,పుష్పాభిషేకం,హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వేద పండితుడు సత్యనారాయణమూర్తి తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మ వారిని దర్శించి దేవాతమూర్తుల కృపకు పాత్రలు కాగలరని భక్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. గోదాదేవి సమేత రంగనాథ్ స్వామి వారికి ఆదివారం సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్థులు మహిళలు, పిల్లలు, పెద్దలు, భక్తులు పాల్గొని స్వామివారి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కళాకారుల భవిష్యత్తుకు అండగా నిలుస్తాం

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** తెలంగాణ డాన్సర్స్ అసోసియేషన్ (టీడీఏ) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం-ఖమ్మం జిల్లాలకు సంబంధించిన కొత్తగూడెం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కొత్తగూడెం రామా టాకీస్ ప్రాంతంలోని సమ్మక్క-సారక్క తల్లి గద్దె సమీపంలోని ఫంక్షన్ హాల్లో సీనియర్ డాన్స్ మాస్టర్లు శ్యామ్, రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ నూతన కమిటీని ప్రకటించారు. ప్రెసిడెంట్గా వికాస్, వైస్ ప్రెసిడెంట్గా సాహస్, జనరల్ సెక్రటరీగా ప్రేమ్, కోశాధికారిగా సాగర్, జాయింట్ సెక్రటరీగా నందు ఎన్నికయ్యారు. సీనియర్ డాన్స్ మాస్టర్ రఘు మాట్లాడుతూ.. తెలంగాణ డాన్సర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్యాన్సర్ల సంక్షేమం, వారి భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. డ్యాన్స్ కళను వృత్తిగా ఎంచుకున్న కళాకారులకు గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు అసోసియేషన్ కృషి చేస్తుందని చెప్పారు. సీనియర్ డాన్స్ మాస్టర్ శ్యామ్ మాట్లాడుతూ.. ఎంతోమంది కళాకారులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి, సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి వారికి ఆర్థిక, ఉపాధి పరంగా సహకారం అందించాలని కళాకారుల తరఫున కోరారు. ఈ కార్యక్రమంలో టీడీఏ తెలంగాణ డాన్సర్స్ అసోసియేషన్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనియన్ సభ్యత్వాల కోసం పలువురు నూతన డ్యాన్సర్లు, డాన్స్ మాస్టర్లు దరఖాస్తు చేసుకున్నారు. కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా త్వరలో టీడీఏ యూనియన్ కార్యక్రమంతో పాటు డాన్స్ కాంపిటీషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ డాన్స్ మాస్టర్లు అనిల్ రాజు, సతీష్, వేణు, అజయ్, సందీప్, గణేష్, చాంద్ పాషా, పండు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రజక జనసేవా సంఘం పట్టణ, యువజన కమిటీలు ఏర్పాటు

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** రజకుల ఐక్యత, సంక్షేమం, హక్కుల సాధన కోసం రజక జనసేవా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని రజక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని దుర్గా టాకీస్ వెనుక ఉన్న ప్లే స్కూల్లో రజక జనసేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణ కమిటీతో పాటు యువజన కమిటీలను ప్రకటించారు. రజకులందరూ సంఘంలో భాగస్వాములై ఐక్యంగా ముందుకు సాగాలని, భవిష్యత్లో రజకుల సమస్యలు, సంక్షేమం, హక్కుల సాధనపై సమిష్టిగా చర్చించి కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో శనిగారపు శంకర్,



రావర్ల వీరయ్య, ఇంద్రాల మురళి, మంచినీళ్ల భిక్షం, గండారపు నరేందర్, ఇంద్రాల సత్యనారాయణ, కొలిపాక గణేష్, గొల్లపల్లి భద్రయ్య, ఇంద్రాల శ్రీధర్, కొత్తకొండ ఎల్లయ్య, లంక ఉప్పలయ్య, మాచర్ల శంకర్, రాసాల శ్రీను, నారాయణపేట కనకరాజు, భావనపల్లి ఉపేందర్, సిహెచ్. ప్రసాద్, గూడెం ముండయ్య, గంపల రవీందర్, సట్ల శేఖర్, కొత్తకొండ శేఖర్, కొరిపాక సురేందర్, సట్ల రవి తదితరులు పాల్గొన్నారు. 3

# రక్తం తీసుకోవడమే కాదు.. తిరిగి ఇవ్వాలి

**ఇంటికో రక్తదాతను తయారు చేయడమే లక్ష్యం**

**యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్**

**కొత్తగూడెం కార్పొరేషన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో లేక ఎందరో ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ప్రతి ఇంటి నుంచి కనీసం ఒక రక్తదాతను తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. క్లబ్ జాతీయ అధ్యక్షుడు జెబి బాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, అత్యవసర వైద్యం పొందుతున్న రోగులు, ఇతర ఆరోగ్య సమస్యలతో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించేందుకు ఇలాంటి





శిబిరాలు ఎంతో దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచనలు, రక్తం అవసరమవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. "రక్తం తీసుకోవడమే కాదు.. తిరిగి ఇవ్వాలి" అనే సందేశంతో యువతలో రక్తదానంపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఒక్క యూనిట్ రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య, లగడపాటి రమేశ్ చంద్, జిల్లా గౌరవ అధ్యక్షుడు వీరు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, జిల్లా కార్యదర్శులు రాజేష్, జబ్బు, మొక్కల బాలు పాల్గొన్నారు. త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ గడ్డం ప్రవీణ్, రైల్వే ఎస్ఐ అశోక్ రెడ్డి, వైద్యులు నాగరాజు, ప్రవీణ్, అఖిల్ తదితరులు శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. గ్రీన్ ఎర్త్ సొసైటీ చైర్మన్ రమేష్ రాథోడ్, కోనేరు పూర్ణ చందర్ రావు, కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ రావి రాంబాబు, రామారావు, భరత్, నిరంజన్ రెడ్డి, రంగనాథ్, ఎస్కే గౌస్ బాషా, ఖలీల్, ప్రసన్న రాయపాటి, చిదిరాల కమల, ఆర్. రమేష్, శ్రీరామ్, ఆసిఫ్, సోయాబ్, అమన్, రఘు, షణ్ముఖ్, శుభాని బాయ్, ధనుష్, జయశ్రీ, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని, రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు.

## జైత్రామ్ మృతి బాధాకరం: ఎమ్మెల్యే

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ మున్సిపల్ కార్మికుడు భూక్యా జైత్రామ్ మృతి చెందడం బాధాకరమని శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంగపేట 23వ డివిజన్కు చెందిన మల్టీ పర్పస్ కార్మికుడు జైత్రామ్ విద్యుత్ దీపాలు అమర్చుతూ స్తంభంపై నుంచి జారిపడి తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. ఖమ్మంలోని మమత జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారని తెలియడంతో ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, మేయర్ మూడ్ గణేష్తో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణించిన కార్మికుడి కుటుం బానికి అన్ని విధాలా అండగా నిలవాలని, ప్రభుత్వం, మున్సిపల్ శాఖ ద్వారా తక్షణ ఆర్థిక పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం కల్పించేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్మికుడికి రావాల్సిన అన్ని రకాల టెర్మినల్ బెనిఫిట్స్ ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన కుటుంబ సభ్యులకు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** సోమవారం కలెక్టరేట్లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను




సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## సీతారామ ప్రాజెక్టుపై వాస్తవాలు వెల్లడిస్తాం

**18న సీపీఎం ఉమ్మడి జిల్లా నాయకత్వం పరిశీలన**



**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించేందుకు ఆగస్టు 18న సీపీఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం ప్రాజెక్టుల పరిశీలన చేపట్టనున్నట్లు జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. మంచికంటి భవన్లో మాట్లాడుతూ సీతారామ కాలువ ద్వారా తుమ్మల చెరువుకు నీరు అందించి 7.89 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని మంత్రి తుమ్మల చేసిన ప్రకటన ఆచరణలో కనిపించలేదని విమర్శించారు. మంత్రుల మాటలు నమ్మి నార్లు పోసిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. సీతమ్మ సాగర్ బహుళ ప్రయోజన ప్రాజెక్టుపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 413 చెరువులకు సీతారామ ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం విఫలమైందన్నారు. పాత డీపీఆర్ ప్రకారం కిన్నెరసాని, రోళ్లపాడు, బయ్యారం చెరువులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. ఆగస్టు 18న జరిగే పరిశీలన కార్యక్రమంలో అశ్వాపురం, బూర్గంపాడు, ములకలపల్లి, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, కె. బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జైత్రామ్ కుటుంబానికి అండగా ఉంటాం

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 (ప్రభాతవార్త):** కార్పొరేషన్ కార్మికుడు భూక్యా జైత్రామ్ మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. విధి నిర్వహణలో గాయలపాలైన చికిత్స పొందుతున్న జైత్రామ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ఆదివారం ఖమ్మం మమత ఆసుపత్రికి చేరుకుని జైత్రామ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మికుడి అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత, గెద్దాడు నగేష్, కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, బండి నరసింహ, ధనరాజ్, దినేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

-ఉద్యోగ,ఉపాధి రంగాల్లో నిరక్ష      ్యం

సీపీఐ నేత బాగం హేమంతరావు

-చింతల వినయ్ నేతృత్వంలో వందలాది మంది సీపీఐలో చేరిక

ఖమ్మం టౌన్,ఆగస్టు 16 (ప్రభాతవార్త):

దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బాగం హేమంతరావు ఆరోపించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిరక్ష       ్యం వహిస్తున్నాయని విమర్శించారు.ఆదివారం చింతల వినయ్ నేతృత్వంలో వందలాది మంది యువకులు సీపీఐలో చేరారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడారు.నైపుణ్యం ఉన్న యువతకు సైతం ఉపాధి లభించడం లేదని, మరోవైపు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం సైతం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పనకు సంబంధించిన హామీ లను అమలు చేయడంలో విఫలమైందన్నారు.యువత సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతోందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష        ్యంగా జనచైతన్య యా్ర తలు, ప్రజా ఉద్యమాలు నిర్వహి స్తునా ్నమని తెలిపారు. చింతల వినయ్‌తో పాటు పార్టీలో చేరిన యువకులందరినీ సీపీఐ సగర్వంగా ఆహ్వానిస్తుందని హేమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యుడు యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వరదా నర్సింహారావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు ప్రతాపనేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మహేష్, విజయ్, రాకేష్, పవన్, రాజు, కిషోర్, కిరణ్, రంజిత్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సీపీఐలోకి ఆహ్వానించారు.



## ప్రసిద్ధ తెలుగు అవధాని గరికిపాటి నేడు ఖమ్మం రాక

ఖమ్మం, ఆగస్టు 16 (ప్రభాతవార్త):



ప్రసిద్ధ తెలుగు అవధాని,సాహితీవేత్త, ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ గరికిపాటి నరసింహారావు నేడు ఖమ్మం రానున్నారు. ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో నేటి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి ప్రవచనాలు ప్రారంభమవుతాయని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందూ ఇతిహాసాల ు,భగవద్గీత,రామా యణాలపై ఆయన చేసే సులభమైన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకోనున్నాయి.గరికిపాటి రాక సందర్భంగా ఎస్‌బిఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## రాథోని లిఫ్ట్ మోటార్లకు కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలి

పెనుబల్లి, ఆగష్టు 16, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పెనుబల్లి రాథోని లిఫ్ట్ మోటార్లకు కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాథోని చెరువు, లిఫ్ట్ ఆయకట్టు ఉమ్మడి రైతులు వినతిపత్రం అందించారు. సాధ్యమైనంత త్వరగా రాతోని లిఫ్ట్ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రైతుల సమక్షంలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా రాతోనే లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్ల సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమస్యను తెలుసుకొని తక్షణమే మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఉన్నతాధికారులతో మాట్లాడటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కేసా సుమ్మ కు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉత్తమ మేనేజర్ అవార్డు

కల్లూరు, ఆగష్టు 16,పభాతవార్త):



స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకుని పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన ఘన ్మైన వేడుకల్లో పెద్దకోరుకోండి గ్రామానికి చెందిన సత్యనారాయణ కిరాణా అధినేత కేసా వెంక ్టేశ్వరారావు పెద్ద కోడలు కేసా సుమ్మ స్వతంత్ర దినోత్స వ సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉత్తమ మేనేజర్ అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్బంగా కేసా సుమ్మ ని పెద్దకోరుకోండి గ్రామ ప్రజలు అభినందించారు.

## సండ్ర ని సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ కల్లూరు మండల నాయకులు

కల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవా



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదినం సందర్భంగా కల్లూరు మండల బి ఆర్ ఎస్ నాయకులు ఆదివారం ఖమ్మంలో సండ్ర నివాస గృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, బోకేలు , స్వీట్స్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు వరుసగా ప్రజల మద్దతుతో గెలిచి, హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా పేరు గడించి, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ప్రజా సేవే శ్వాసగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన గొప్ప నాయకుడు మాజీ ఎమ్మెల్యే సండ్ర అని కొనియాడారు. వారు ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షి        ంచారు. ఇటీవల కొందరు నాయకులు సండ్ర పై ఈర్ష్యా ద్వేషాలతో తప్పుడు ప్రచారం చేస్తూ, చౌకబారు వ్యాఖ్యలు చేస్తూ ఆనంద పడుతున్నారని,ం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కల్లూరు మండల అధ్యక్షులు పాలేపు రామారావు, మాజీ సొసైటీ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మైనార్టీ నాయకులు సయ్యద్ రవూఫ్, కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్స్ ఇస్మాయిల్, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, సయ్యద్ రేష్మ ఇంతియాజ్, మాజీ మండల కో ఆప్షన్ షేక్ కమ్లి, బిఆర్ఎస్ మండల నాయకులు కొరకొప్పు ప్రసాద్, కట్టా అర్లప్ప, పాలడుగు శంకర్ రావు, బొల్లం వెంకటేశ్వర్లు, జర్పుల రాములు, జాకీర్ నవాబ్ , శిరసాని రాజు, సన్నీ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఐలయ్యకు వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు



గాంధీచౌక్, ఆగస్టు 16(పభాతవార్త):

ఖమ్మంకు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు కవి, రచయిత పంజాల ఐలయ్యకు వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు 2026 లభించింది. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆనందలహరి సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి గాను జాతీయ సమైక్యత పురస్కారానికి ఎంపిక చేశారు. ముఖ్య అతిథులు ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, వంశి ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కా ను వెంకటరమణ సినీ నటులు జెన్నీ, ఏసిపి నరేష్‌రెడ్డి చేతుల మీదుగా జాతీయ సమైక్యత పురస్కారాన్ని అందజేశారు.ఈ సభకు వందే భారత్ మూవీ డైరెక్టర్ మల్లం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అవార్డుతోపాటు ప్రశంస పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న శెట్టి,రాపర్తి

ఖమ్మం అర్బన్,ఆగస్టు 16(ప్రభాతవార్త):



ఖమ్మం మున్నూరు కాపు రాష్ట్రనాయకులు శెట్టి రంగారావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ నగరంలోని పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ఆదివారం గుర్రం జగన్మోహన్‌రావు ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ వ్యాపారవేత్త సుంకరి శ్రీనివాసరావు స్వరూపరాణి దంపతుల కుమారుడు సాయికిరణ్ భూమిక ల వివాహ వేడుక, ఖమ్మం రూరల్ మారెమ్మగుడి ఏఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ముత్యాల గోవర్ధన్ స్వప్న ప్రియుల కూతురు అపూర్వ నూతన వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## యువత రాజకీయాల్లోకి ముందుకు రావాలి

కల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవా



యువత రాజకీయాల్లోకి ముందుకు రావాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఖమ్మం జిల్లా ఇన్చార్జి గడల శ్రీనివాసరావు యువతను కోరారు. కల్లూరు లో ఆదివారం టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భవిష్యత్తు యువతదేనని యువకులంతా రాజకీయంపై అవగాహన ఉండి ముందుకు రావాలని కోరారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకే యువత రాజకీయ రంగ ప్రవేశం చేయాలని కోరారు. అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకే జనసేన పార్టీ ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి తదితర మండలాల నుంచి జనసేన పార్టీ కార్యకర్తలు, ఆయా మండలాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

# మధిరలో రాజకీయ వేడి

### కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మధ్య మాటలతూటాలు
### అభివృద్ధిపై విమర్శలు ప్రతి విమర్శలు
### త్వరలోనే మధిర పై జాతీయ మీడియా దృష్టికి
### దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలంటూ కాంగ్రెస్ సవాల్





మధిర ఆగస్టు 16 ప్రభాతవా

మ్తధిర నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి సంక్షేమంపై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాలు పై బిఆర్ఎస్ పార్టీ విమర్శల వస్త్రానికి తెర లేపింది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సోషల్ మీడియా వేదికగా విమర్శలను ఎక్కుపెట్టారు. ప్రధానంగా మధిరలో జరుగుతున్న అభివృద్ధి పనులు మధిర కోసమా డిప్యూటీ సీఎం కోసమా అంటూ కోట్ల రూపాయల అభివృద్ధి పనులలో కమిషన్ల పర్వమే ఎక్కువగా ఉన్నదని విమర్శలు చేశారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచే విధంగా అభివృద్ధి పనులు కొనసాగాలని ఔటర్ రింగ్ రోడ్డు వలన ఎటువంటి ప్రయోజనం లేకపోగా ఆపేరుతో రైతుల పొలాలను బలవంతంగా లాక్కోవడం చూస్తూ ఊరుకోమని అన్నారు. 600 కోట్లతో చేపడుతున్న వంగవీడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మధిర లో వైరా ఏరు రిటైనింగ్ వాల్ నిర్మాణం లో పారదర్శకతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 2007 నుండి ఎమ్మెల్సీగా ఉన్న డిప్యూటీ సీఎం మధిర ప్రాంతానికి చేసింది శూన్యమని, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి మధిర కంటే ఆయన కుటుంబానికి ప్రయోజనం ఎక్కువ అని లింగాల ఘాటుగా విమర్శించారు. మధిర మండలంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం ద్వారా మీడియా దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు లింగాల పేర్కొన్నారు. అయితే బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కమల్ రాజు చేసిన ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పారుపల్లి విజయ్ టౌన్ అధ్యక్షుడు తలుపు వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు సూరంశెట్టి కిషోర్ తో పాటు పలువురు నాయకులు తీవ్రంగా ఖండించారు. పదేళ్ల కాలంలో మధిర అభివృద్ధికి దూరమైందని, ప్రస్తుతం కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు విమర్శలు చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా ప్రతి దాడి చేశారు. తాము రెండున్నరలుగా చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజల ముందు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని పదేళ్ల కాలంలో మధిరకు చేసిన అభివృద్ధిపై లింగాల కమల్ రాజ్ చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. భట్టి విక్రమార్క పై విమర్శలు చేసే ముందు కమల్ రాజ్ తనకు తాను ప్రశ్నించుకోవాలని మధిర ప్రజలు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారని హితవు పలికారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అధికార ప్రతిపక్ష పార్టీల విమర్శలు ప్రతి విమర్శలతో ప్రజలలో భిన్నమైన ప్రతిస్పందన వెల్లడవుతుంది. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రిటైనింగ్ వాల్ వంగవీడు లిఫ్ట్ ఇరిగేషన్ మధిర అవుటర్ రింగ్ రోడ్డు పనులపై ఆసక్తికరమైన చర్చ కొనసాగడం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్లడిస్తున్న అంశాలపై అధికార పక్షం నుండి ఆశించిన మేరకు స్పందన లేకపోగా కేవలం విమర్శలకు ప్రతి విమర్శలు చేసేవిగా మారిందని ప్రజల్లో చర్చ కొనసాగుతుంది.




## తిరుమలాపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు.



..చింతకాని ప్రభాత వార్త ఆగస్టు 16

మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా ఆదివారం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా, డ్రైనేజీ కాలువల చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో దోమల బెడద పెరుగుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు వెంటనే స్పందించి గ్రామంలోని రోడ్ల ఇరువైపులా, డ్రైనేజీ కాలువల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామం మొత్తం పరిధిలో పిచ్చి మొక్కలపై కలుపు మందు పిచికారీ చేయించారు. దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు

## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా పాపట్ల రమేష్

మధిర ఆగస్టు 16 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మధిరకు చెందిన పాపట్ల రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బండ్ల రీగాన్ ప్రతాప్ ఉత్తర్వులు విడుదల చేశారు.

పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ ఈ బాధ్యతలను అప్పగించిందని జిల్లా నాయకత్వం పేర్కొంది.



పాపట్ల రమేష్‌ను జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల మధిర పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆయన నియామకంతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేస్తూ, రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నమ్మకాన్ని నిలబెడుతూ ఎస్సీల సంక్షేమం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి.

కొణిజర్ల ఆగస్టు16ప్రభాత వార్త;

రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామం సమీపంలో గల గురుకుల కళాశాలలో సంఘం 13వ మండల మహాసభ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి రంజాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండున్నరలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలను ప రి ష్ క రి ం చ ్ డ ్ ం లో విఫలమైందన్నారు. నేటి వరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో యూనిఫాం నోటు పుస్తకాలు అందలేదన్నారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్ టీసీలను రెగ్యులర్ చేయాలని మైనార్టీ పాఠశాలలకు కేర్ టేకర్ ను నిర్మించాలని బీసీ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజశేఖర్ చింతకాని మండల అధ్యక్షులు జీడిఎస్ వీ రమణ వైరా తదితరులు పాల్గొన్నారు.



**నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..**

అనంతరం సంఘం నూతన మండల కమిటీని సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చిలుకూరి వీరాస్వామి చిలుకూరి వీరాస్వామి ప్రధాన కార్యదర్శిగా ఎం ప్రసాద్ రావు కోశాధికారిగా ఖాదర ఎన్నికయ్యారు. వీరితోపాటు మరో 11 మందిని సమావేశం కమిటీ సభ్యులుగా చేసింది.

## బోనంతో మల్లెల మడుగు.
## అమ్మవారి సన్నిధిలో భక్తజన సందడి.

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు16;

గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలు శ్రావణమాసం మొదటి ఆదివారం మల్లెల మడుగు గ్రామంలో భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఇంటిని శుభ్రం చేసుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం వండి బోన్నా నెత్తిన ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలి" అంటూ భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. గ్రామ దేవత బొడ్రాయి వద్ద తొలి పూజ నిర్వహించారు. నైవేద్యం సమర్పించి, పొట్టేళ్ళు బలి ఇచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించారు. పారిశుద్ధం, తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. బోనాల వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## నిదానపురానికి బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు

మధిర ఆగస్టు 16 ప్రభాతవార్త

మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సిగ్నల్ సమస్యను పరిష్కరించే దిశగా బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ఇటీవల జరిగిన టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశాలలో కమిటీ సభ్యులు అమరవాది సత్యనారాయణ రెడ్డి అనేకసార్లు ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి సిగ్నల్ సమస్యను పరిష్కరించి ఉత్తమమైన సిగ్నల్ అందించే అందుకు టవర్ ని ఏర్పాటు చేయవలసిందిగా కోరిన నేపథ్యంలో ఎట్టకేలకు టవర్ ను మంజూరు చేస్తూ బిఎస్ఎన్ఎల్ సంస్థ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ రంగ సంస్థ సేవలను మారుమూల గ్రామాల ప్రజలకు అందించేందుకు వీలుగా టవర్ మంజూరు చేయడం పట్ల ఎంపీ రఘురాం రెడ్డి అడ్వైజరీ కమిటీ సభ్యులు అమరవాది సత్యనారాయణరెడ్డి లకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి...

కొణిజర్ల ఆగస్టు 16 ప్రభాత వార్త:

కొణిజర్లలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశం గుగ్గులోత్ రాంబాబు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కమిటీసభ్యులు చలమాల విట్టా్రావు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ వర్కర్ల యొక్క జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయని, కనీస వేతనం అమలు జరగటం లేదని, మల్టీ పర్పస్ విధానం పెట్టి కార్మికులను పెట్టి చాకలి చేస్తున్నారని తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నెంబర్ 5 ని తీసుకురావడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారు కనుక జీవోను తక్షణమే రద్దు చేయాలనిపిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యత ముందు పోవాలని గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని 8,19 తారీకుల్లో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్ర పంచాయతీ వర్కర్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సుడిగుణంలో నెట్టబడుతున్నారని కనీస వేతన అమలు చేయాలని, కార్మికుల్ని ఇబ్బంది చేస్తున్నా అధికారులపై తగిన చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. సిఐటియు మండల నాయకులు మోత్కూరి వెంకటేశ్వర్లు, కొనిజర్ల మండలం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు భూక్య. నారాయణ, కంపసాటి సత్యనారాయణ, సంఘపత్ చిలుకూరి, సుంకర రమణ, కుంభ జ్యోతి, డీకొండ ప్రవీణ్, పాప కంటే ఆదినారాయణ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పశువుల మృత్యు మకాం!

### రామవరం-కొత్తగూడెం మార్గంలో రాత్రివేళ మూగజీవుల సంచారం..

### ప్రమాదాల ముప్పుతో వాహనదారుల బెంబేలెత్తింపు





**కొత్తగూడెం, ఆగష్టు 16 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే విజయవాడ-జగదల్పూర్ జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ముఖ్యంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో రాత్రి వేళల్లో పశువులు గుంపులుగా జాతీయ రహదారిపైకి చేరుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో అతివేగంగా దూసుకొచ్చే వాహనాలకు ఒక్కసారిగా రోడ్డుపై ప్రత్యక్షమవుతున్న పశువులు ప్రాణాంతక అడ్డంకులుగా మారుతున్నాయి.



#### సడన్ బ్రేకులతో ప్రమాదాల బారిన వాహనదారులు

రామవరం సెంటర్ నుంచి 14 నంబర్ ప్రాంతం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా రాత్రి సమయంలో పదుల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చీకట్లో రహదారిపై ఉన్న పశువులు వాహనదారులకు సరిగా కనిపించకపోవడంతో, సమీపానికి వచ్చిన తర్వాత ఒక్కసారిగా బ్రేకులు వేయాల్సి వస్తోంది. దీంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులకు ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారింది. పశువులను తప్పించుకునే క్రమంలో వాహనాలు పక్కకు మళ్లడం, ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారు చెబుతున్నారు.

#### వాహనాలపై పశువుల దాడులు..

భయాందోళనలో స్థానికులుమరోవైపు రహదారిపై సంచరిస్తున్న గేదెలు, ఇతర పశువులు వాహనదారులపై కొమ్ములతో దాడి చేస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నట్లు సమాచారం. దీంతో వాహనదారులతో పాటు రహదారి వెంట నివసించే స్థానిక ప్రజలు కూడా భయాందోళనకు గురవుతున్నారు.

#### యజమానుల నిరక్ష్యమే కారణమా?

పశువులను రోడ్లపైకి వదిలేసి వాటిని పట్టించుకోకపోవడం వల్లే సమస్య తీవ్రతరం అవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పశువుల యజమానులు బాధ్యతగా వ్యవహరించి రహదారులపైకి మూగజీవులను వదల కుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

#### కార్పొరేషన్ అధికారులు స్పందించాలి

జాతీయ రహదారిపై పశువుల సంచారాన్ని నియంత్రించడంతో పాటు, రోడ్లపై పశువులను వదిలే యజమానులను గుర్తించి హెచ్చరికలు జారీ చేయాలని, అవసరమైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు. ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రామవరం-కొత్తగూడెం జాతీయ రహదారిపై పశువుల సంచారం ఇలాగే కొనసాగితే ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, సంబంధిత శాఖలు స్పందించి పశువులను రహదారిపైకి వదిలే వారిపై చర్యలు తీసుకుని వాహనదారుల ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది.

# అధిక సంఖ్యలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ, ఆగస్టు 16, ప్రభాతవార్త** పాల్వంచ మండలంలోని కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలలతో పాటు పరిసర గ్రామాలు, ఇతర జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అమ్మవారి కటాక్షం కలగాలని ప్రార్థిస్తూ భక్తులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అన్నప్రాశనలు, వాహన పూజలు, తల నీలాల సమర్పణ, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కానుకలు తదితర మొక్కు లను చెల్లించి అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద పంపిణీ, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.



## మెయిన్ కెనాల్ నిర్మాణంలోనే అంతులేని అవినీతి

### ఏన్కూర్ లింక్ కెనాల్లో ఇరిగేషన్ పరువు కొట్టుకుపోయింది

### నాణ్యతా ప్రమాణాల గుట్టురట్టయింది

### తూతూమంత్రంగా మరమ్మతు చేసేందుకు ఇంజనీర్ల తంటాలు

### ఎక్కడివారక్కడే గుప్‌చుప్

### వామపక్షాల జోక్యంతో కాంట్రాక్టర్ల అదృశ్యం

### ట్రయల్‌రన్‌లోనే ధ్వంసమైతే ఈ ప్రాజెక్ట్ ఇంకెందుకు

### గొప్పలు చెప్పుకు తిరిగే పాలకులు ఇప్పుడేమంటారు

### అసలా లెయింగ్‌ని సరిచేయడంకూడా కష్టమేనంటున్నారు

### కేంద్ర జలవనరుల సంఘానికి గిరిజనుల ఫిర్యాదు

### "సిబిఐ" విచారణకు మాజీ మంత్రి జలగం డిమాండ్

# సీతారామ కాల్వలు.. సర్వనాశనం

## వేల కోట్ల ప్రజాధనం గోదారిపాలు

**ఏన్కూరు/ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రచారం చేసుకుంటున్న "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్" కాలువల నాణ్యతా భాగోతం వీధినపడింది. ఫట్టుమని పది రోజు లైనా పారని నీటి ఒరవడికి ప్రధాన కాలువ లైయింగ్ సర్వనాశనమైంది. ఏన్కూరు.. పల్లెవాడల మధ్యన మన తెలంగాణా నీటి పారుదల ఇంజనీర్ల అవినీతి గుట్టురట్టయింది. వేలకోట్ల ప్రజల డబ్బుతో నిర్మించిన కట్టడం నామరూపాల్లేకుండా ఓచోట కొట్టుకు పోయింది. ఈ కాలువలో గరిష్ఠంగా 9వేల క్యూసెక్కుల నీటి రవాణా ఉంటుంది. అంత ఒరవడికి తట్టుకుని కెనాల్ అంచులు కోతకు గురికాకుండా పటిష్టమైన సిమెంట్ కాంక్రీట్ నిర్మాణాన్ని చేపడతారు. దాన్నే "లెయింగ్" అంటారనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్ప క్కర్లేదు. కాగా కమలాపురం నుంచి ఖమ్మం జిల్లాలోని అనేక రిజర్వాయర్లతో ఎన్ఎస్‌పి కాలువల ద్వారా గోదారి నీటిని అనుసంధానించేందుకు ఉద్దేశించిన ఈ ప్రధాన "ఏన్కూర్ లింక్ కెనాల్" నిలువునా నిర్వీర్యమైపోయింది. ఓప్రదేశంలో ఆ లెయింగ్ కొట్టుకుపోయింది. దాన్ని చిటికెలో సరిచేసేస్తామంటూ ఓ ఇంజనీర్ సార్ చాలా సింపుల్‌గా శెలవిచ్చారు. అంటే ప్రస్తుతం రూ.20వేల కోట్లకు పైగా ఎగబాకిన ఈ మెగా లిఫ్ట్ ప్రాజెక్ట్‌లో ఇలా పనికిమాలిన పనులు చేయడం., నీటి ఒరవడికి కొట్టుకుపోతే తిరిగి మరమ్మతులు చేయడం అనే చర్యలను అసలు సమాజం హర్షిస్తుందా. సమాజం దాకా ఎందుకూ ఇంజనీర్లకు మాత్రం అన్నం తినాలని ఎలా అనిపిస్తుంది. ఇది చాలా దారుణమైన విషయం. ఇదే ప్రదేశంలో పలు చోట్ల కాలువ అంచులకు అనేక పగుళ్ళు కనిపిస్తున్నాయి. అంతే కాదు దుమ్ముగూడెం అనికట్ మొదలు కాలువ మార్గంలో చాలా చోట్ల చాలా ఘోరమైన నాణ్యతాలోపాలు





నాసిరక నిర్మాణాలు బయటపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొద్దిరోజుల ప్రవాహానికే ధ్వంసమైతే., మరి ఏటా గరిష్ఠంగా 40రోజుల పాటు ఈ కాలువల్లో నీటిని పారించాలి కదా. అప్పుడేం చేస్తారు. అడుగడుగునా నిర్మాణ లోపాలు బయటపడుతుంటే., ప్రతీరోజూ మరమ్మతులు చేసుకుంటూ పోతారా. భవిష్యత్తులో ఇది ఇంజనీర్లకు తలనొప్పులు తెచ్చిపెట్టేలా ఉన్నది.

ఇంకో విషయం ఏమంటే లెయింగ్ కొట్టు కుపోయిన విషయం బయటపడగానే దాన్ని మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేయగా., సిపిఎం నాయకులు రంగంలోకి దిగడంతో మొహం చాటేసినట్లు ఆపార్టీ నాయకులే ఆరోపించారు. ఈ టీం శుక్రవారం నాడు సంఘటనా స్థలాన్ని సందర్శించి., పరిస్థితిని సమీక్షించి ఈ దోపిడీపై కన్నెర్రచేశారు.



#### నాణ్యతా ప్రమాణాలిలా ఉండాలి

ఈ ప్రధాన కాలువ హైకెపాసిటీ గ్రావిటీ ఫ్లో సిస్టంతో నిర్మితమవుతుంది. రెండు సమాంతర రేఖలు., మరో రెండు అసమాంతర రేఖలతో ఏర్పడిన చతుర్భుజ (ట్రెపిజోడియల్)క్రాస్ సెక్షన్ వాటర్ ప్లెయిన్ సిమెంట్ కాంక్రీట్‌తో కాలువల అంచుల్ని లెయింగ్ చేయాలి. 9వేల క్యూసెక్కుల నీటి ప్రవాహ ఉధృతిని తట్టుకునేందుకు బ్యూరోఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బిఐఎస్) అలానే రాష్ట్ర ఇరిగేషన్ నిపుణులు సంయుక్తంగా ఈ డిజైన్ ఇచ్చారు. దీని ప్రకారం., ట్రెపిజోడియల్ సెక్షన్ ఫర్ ఆప్టిమల్ హైడ్రాలిక్ ఎఫిషెన్సీ అండ్ స్ట్రక్చరల్ స్టెబిలిటీ కోసం "బెడ్ అలానే సైడ్ స్లోప్స్" 10 సెంటీమీటర్ల(100ఎంఎం) మందంతో కాంక్రీట్ చేయాల్సి ఉన్నది. సైడ్‌స్లోప్‌ని 1.5(హెచ్) ఇంటర్నల్ సైడ్‌స్లోప్‌టు ప్రీవెంట్ సాయిల్ ప్రెషర్ కొలాప్స్‌ని తట్టుకునేందుకు తదనుగుణ నాణ్యమైన మెటీరియల్ కాంపొనెంట్స్‌ని నిపుణులు స్పెసిఫై చేశారు. అలానే జాయింట్ల భాగంలో 4.5 నుంచి 6 మీటర్ల నిడివితో (20 ఎంఎం వైడ్ జాయింట్)న ప్రెషర్‌రిలీఫ్ వాల్స్(పిఆర్‌వీఎస్) నిర్మించాలని డిజైన్లో స్పష్టంగా చెప్పారు. ప్రతీ కిలోమీటర్‌కీ గరిష్ఠంగా 3 చోట్ల "కోర్ శాంపిల్" తీసి చూస్తే 10 సెంటీమీటర్ల థిక్‌నెస్ స్పెసిఫికేషన్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ 90 శాతానికన్నా నాణ్యత తగ్గకూడదని నిర్దేశించారుకూడా. లెయింగ్ సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ ఐఎస్ కోడ్ 3873గానూ, డిజైన్ క్రైటీరియా ఫర్ లైన్డ్ కెనాల్ ఐఎస్ కోడ్ 10430గా చూపించారు. ఈ పారామీటర్లతో కూడిన కాంక్రీట్ పూర్తయ్యాక 14రోజుల పాటు విధిగా వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉంటుంది. మరి ఇన్ని నాణ్యతా మార్గదర్శకాలు అందుబాటులో ఉండగా., ఇంజనీర్లు ఈ నిర్మాణాన్ని ఇంతిలా ఎలా నాశనం చేశారో చాలా లోతైన అధ్యయనం జరగాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి. దీనిపై కేంద్ర జలవనరుల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్లు తెలిసింది.

#### సిబిఐ విచారణ జరిపించాలి : జలగం ప్రసాదరావు డిమాండ్

ఈ సంఘటపై మాజీ మంత్రి జలగం ప్రసాదరావు విస్మయాన్ని వ్యక్తం చేశారు. పదిరోజులైనా ఈ కాలువల్లో నీరు పారకుం డానే లెయింగ్ ఇలా సర్వనాశనమవడం క్షమించరానిదన్నారు. ఏస్థాయిలో ఇందులో అవినీతి పేట్రేగిపోయిందో చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇకేం కావాలన్నారు. ప్రభుత్వంలోని కొన్ని కీలక విభాగాలే కాంట్రాక్టర్లుగా దూరి వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంక్రీట్ పోర్షన్స్‌కి గోదావరి ఇసుక లీడ్‌గా ఇవ్వగా., కావాలని కెటిపిఎస్ ప్లైయా ష్‌ని తెచ్చి నాసిరకపు నిర్మాణాలు పూర్తిచేసి నందునే ఇప్పుడీ దుస్థితి వచ్చిందని దుయ్య బట్టారు. గిరిజన ప్రాంతాల్లో చేపట్టే నిర్మాణా లకు అంచనా వ్యయానికన్నా 25శాతం అధికంగా బిల్లులు డ్రా చేసే వీలుందని., అందువల్ల ఈ చర్యలు నేరుగా గిరిజనుల ప్రయోజనాలకు నిలువునా నిప్పు పెట్టడమేనని ఆరోపించారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ తొలిరూపకర్తలమైన తమకు ఈ ఘోరాన్ని చూస్తే నిద్రపట్టడంలేదన్నారు. ఆరోజున ఈ డిజైన్‌ని గెలిచేసి., గోదావరి నది నుంచి ఖమ్మం జిల్లా మొత్తం ఎత్తులో ఉంటే నీళ్ళు ఏవిధంగా ఎదురు ఎక్కుతాయన్న పెద్దమనుషులు., ఈరోజున మేమే ఘనులమని భుజాలు ఎగురవేస్తున్నారని., మరి ఈ తాజా విధ్వంసాన్ని కూడా ఈ ఘనుల ఖాతాలోనే ఖచ్చితంగా వేయాలన్నారు. తాను దీనిపై జాతీయ ఎస్‌టి కమీషన్‌కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నానని., దీంతో పాటే రూ.20వేల కోట్లకు పైగా ప్రజాధనంతో నిర్మించిన ఇంత నాసిరక కట్టడంమీద "సిబిఐ" విచారణకూ డిమాండ్ చేస్తున్నానని ప్రభాతవార్తతో చెప్పారు.

# బోనమెత్తిన పాత పాల్వంచ

### మైసమ్మతల్లి దేవాలయంలో ఘనంగా శ్రావణమాస బోనాల మహోత్సవం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు...



**పాల్వంచ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త:** పాతపాల్వంచ లోని గడియకట్ట ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాసపు బోనాలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసపు మొదటి ఆదివారం నిర్వహించే బోనాల కార్యక్రమాన్ని ఆదివారం కనులపండుగగా నిర్వహించారు. దేవాలయం పూజారులు పురాణం పవన్ శర్మ శాస్త్రి, పురాణం సుమన్ శాస్త్రి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు.

ఈ ప్రత్యేక పూజల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాతపాల్వంచ పుర వీధుల్లో ఊరేగించారు. మహిళలు తమతమ ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మలకన్న అమ్మదయ వుంటే అంతా శుభమే జరుగు తుందని కొత్వాల అన్నారు. అమ్మను పూజిస్తే సకల పాపాలు తొలగిపోతా యన్నారు.

ఈ కార్యక్రమంలో పాతపాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, శ్రీ మైసమ్మతల్లి దేవాలయం కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, గడదేశి వెంకటేష్, పాశం నాసరయ్య, బర్ల పాపారావు, ముత్యాల కోటేశ్వరరావు, బొందిల శేషగిరి, కొండపల్లి నాగరాజు, దుర్గా రావు, వజ్జల రాము, చిన్నపండు, ధర్మరాజుల రమేష్, యాటా బొందిలి బాలాజీ, బండారు తేజ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల అరాచకాలను ప్రోత్సహిస్తున్నారు

### మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం అర్బన్, ఆగస్టు16 (ప్రభాతవార్త):** ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విమర్శించారు. గతంలో తనపై 'కాశీం రజ్వీ' అంటూ తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులు ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఆయన కుమారుడి వెంట ఉంటూ ఇసుక, మట్టి, భూ అక్రమాలకు పాల్పడుతున్నారని పువ్వాడ మండిపడ్డారు. ఆదివారం జరిగిన ఖమ్మం నగర ఖానాపురం హవేలి పరిధి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు కల్పించినా బీఆర్ఎస్ పార్టీతోనే కార్యకర్తలు ఉన్నారని, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎవరి ఉడత ఊపులకు భయపడేది లేదని, తగిన సమాధానం చెప్పేలా వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఖమ్మం అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం అభివృద్ధికి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకునే విధంగా ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నడూ 'జై తెలంగాణ' అనని తుమ్మలను కేసీఆర్ మంత్రిని చేశారని అన్నారు. తుమ్మల ఏ పార్టీలో ఉన్నా మంత్రి పదవిని అనుభవించారని, అయితే ఖమ్మం ప్రజలకు ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. తాను ఖమ్మం నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాలుగా పువ్వాడ కుటుంబానికి ఖమ్మం నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. సోషల్ మీడియాలో పువ్వాడ అజయ్ కుమార్ పేరు కనిపిస్తే కొందరు ఉబలాటపడుతున్నారని ఆయన విమర్శించారు. పాత కాంగ్రెస్ కంటే కొసరు కొత్త కాంగ్రెస్ నాయకులే ఎక్కువ హడావుడి చేస్తున్నారని, ఇదే విషయాన్ని కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. నిర్మాణం పూర్తయిన ఏడాదికే కాలువ సీసీ లైనింగ్ కూలిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజాధనంతో చేపట్టిన ఇలాంటి భారీ ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన దేవరపల్లి-ఖమ్మం జాతీయ రహదారికి క్రెడిట్ తీసుకునేందుకు ప్రచారం చేసుకుంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరాటపడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రహదారిని తన ఘనతగా చూపించుకు నేందుకు షో చేసేలా ప్రయత్నించడం సరికాదన్నారు. ఆ హైవేపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోజుకో ప్రమాదం చోటుచేసుకుంటున్నప్పటికీ ప్రజల భద్రతపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మున్నేరుపై తీగల వంతెన, రక్షణ గోడలు, ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణాలకు కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పువ్వాడ తెలిపారు. వాటికి నిధులు విడుదల చేసి, జీవోలు జారీ చేసింది నాటి కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. మున్నేరు వరద బాధితులకు శాశ్వతంగా అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టామని చెప్పారు. ఖమ్మం బస్‌స్టాండ్‌ను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తే, దానిపై అనేకమంది విమర్శలు చేశారని అన్నారు. గోళ్లపాడు చానల్‌ను సుందరంగా తీర్చిదిద్దింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్ సినిమా లాగా ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# సీతారామ ప్రాజెక్టు పరిశీలనకు సిపిఎం జిల్లా నాయకత్వం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు16**

;సిపిఎం పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం ఆగస్టు 18న చేయనున్న సీతారామ,సీతమ్మ సాగర్ ప్రాజెక్టుల పర్యటన జయప్రదం చేయాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సిపిఎం సీనియర్ నాయకులు సర్గం బాలనర్సయ్య ఇంటి వద్ద జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం



మంత్రుల అబద్దాలువాస్తవాలు వెల్లడించడం కోసం సిపిఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం రానున్నారు. హాజరయ్యే నాయకులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. బిజికొత్తూరు, కుమ్మరి గూడెం వద్ద నిర్మించే ప్రాజెక్టు నుంచి జూలూరుపాడు మండలం వినోభా నగర్ వరకు 104 కి.మీ పర్యటన జరుగుతుందన్నారు. అశ్వాపురం మండల రైతాంగం18వ తేదీన జరిగే పర్యటనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సర్గం బాలనర్సయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శంబిరెడ్డి, సాంబశివరావు, దండి రాములు, గొడుగు

# రమేష్ ఖాతాలో మరో జాతీయ అవార్డు.

**.అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 16:**

మండలానికి చెందిన సాంస్కృతిక పరిరక్షణ నిపుణుడు, రచయిత, గాయకుడు డా. తోకల రమేష్ కు మరో ప్రసిద్ధ జాతీయ అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఇంటర్నేషనల్ సాంస్కృతిక సంస్థ మరియు కళారత్న మూవీస్ మరియు ఆనందలహరి సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డులు - 2026 కార్యక్రమం స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న డా. తోకల రమేష్ కు ఈ అవార్డును ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు ప్రదానం చేశారు. సమాజ సేవతో పాటు కళా, సాంస్కృతిక రంగాల్లో తోకల రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి నిర్వాహకులు ఈ గౌరవాన్ని అందించారు. ముఖ్యంగా కోలాటం కళను ప్రోత్సహించడం, కళాకారులకు శిక్షణ ఇవ్వడం, జానపద కళలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషికి ఈ




అవార్డు లభించింది. తెలుగు రాష్ట్రాల్లో జానపద కళలకు విశేష ప్రాధాన్యత కల్పిస్తూ, అనేక మంది మహిళా కళాకారులకు కోలాటం శిక్షణ అందించిన రమేష్ సేవలను పలువురు ప్రముఖులు అభినందించారు. కళ, సాహిత్యం, గానం, సామాజిక సేవల పట్ల ఆయనకు ఉన్న ఆసక్తిని ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రశంసించారు. అవార్డు స్వీకరించిన అనంతరం డా. తోకల రమేష్ మాట్లాడుతూ, మరుగున పడిపోతున్న జానపద కళలకు ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు, తన కళా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచింది. జానపద కళలను, ముఖ్యంగా కోలాటం కళను భావితరాలకు అందించేందుకు నా వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు జెన్నీ వంశీ ఇంటర్నేషనల్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, ప్రముఖ మిమిక్రీ కళాకారులు కళా రత్న మల్లం రమేష్ ,సినీ కళాకారులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలు కోలాట బృందాల శిష్యులు, కళాభిమానులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. కోలాటం వంటి మన సంప్రదాయ జానపద కళలను పరిరక్షిస్తూ, కళాకారులను ప్రోత్సహిస్తూ కొనసాగిస్తున్న సేవలకు ఈ జాతీయ స్థాయి పురస్కారం మరో గుర్తింపుగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. రమేష్‌కు లభించిన ఈ గౌరవం స్థానిక కళాకారుల్లోనూ, వారి శిష్య బృందాలలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# తల్లీ... చల్లగ దీవించు బోనమెత్తిన మొండికుంట

**బోనమెత్తిన ప్రతి అడుగులో భక్తి.**
**అమ్మవారి సన్నిధిలో ప్రతి**
**మనసులో శక్తి.**
**ముత్యాలమ్మ దీవెనలతో**
**సుఖసంతోషాలతో వర్ధిల్లాలి.**



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 16:**

గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి బోనాల వేడుకలు శ్రావణమాసం మొదటి ఆదివారం మొండికుంట గ్రామంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఇంటిని శుభ్రం చేసుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం వండి బోనం నెత్తిన ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలి అంటూ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామని



తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. పారిశుద్ధం, తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. బోనాల వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ నేపథ్యంలో గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. భక్తులందరూ ప్రశాంత వాతావరణం లో ఈ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.




## గ్రామాన్ని సల్లంగా చూడు తల్లి. పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలి.



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 16:**

మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చారు. గ్రామమంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని ఎల్లప్పుడూ పాడిపంటలు తో సమృద్ధిగా ప్రతి ఇంటా అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ముత్యాలమ్మ అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, రైతన్నల కళ్లల్లో ఆనందం నిండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని పిల్లలు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజావాణి.

**పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 16.**

మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంకీర్త్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణిలో అధికారులకు అందజేయవచ్చున్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సంకీర్త్ కోరారు.

## బాలకృష్ణ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 16:**

మల్లెలమడుగు గ్రామం ఎస్సీ (సర్వయ్య గుంపు) కాలనికి చెందిన కాసర్ల బాలకృష్ణ శనివారం మృతి చేసింది విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ ఆదివారం వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఆవుల రవి, గొల్లపల్లి నరేష్, బచ్చలకూరి వెంకట్, వంగూరి మధు, బొడ్డు సైదులు, బొడ్డు కృష్ణ, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డర్ సాధించిన వారికి సన్మానం

**ఇల్లెందు అర్బన్ ఆగస్టు16( ప్రభాతవార్త**

)24 ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో, గిన్నిస్ రికార్డ్ అవార్డు గ్రహీత కుసుమ సంపత్ (బెల్లం భాస్కర్ మనవడు) కొప్పురావూరి వెంకట్, లను వాకర్స్ టీం, కలవల రాజారం షేక్ యాకుబ్ షావలి, రాజు పాసి ప్రభునాథ్, యాదవ్ పిటి సార్ నదీమ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పూలమాలలతో శాలువా కప్పి సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వెంకట్ వయసు 23 సంవత్సరాలు, తన బరువు 147 కేజీలు, అత్యంత కటోర శ్రమతో 24 గ్రౌండ్లో 6 నెలల కాలం పాటు తన బరువును 79 కేజీలకు తగ్గించడం అది సామాన్య విషయం కాదని. చిన్న పిల్లవాడు తినే టైంలో కేవలం ఆదివారం మాత్రమే అన్నం తింటూ మిగతా రోజులన్నీ కూడా డ్రై ఫ్రూట్స్ ని కొనసాగిస్తూ తన బరువును తగ్గించడం చాలా ఆనందానీ ఇచ్చిందని వాకర్స్ తెలిపారు. పేదింటా పుట్టిన కుసుమ సంపత్, 49, సంవత్సరాలు కరాటే లో డిస్టిక్





స్టేట్ నేషనల్ వరల్డ్ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధించడం పట్ల చాలా ఆనందాన్ని సంతోషాన్ని పంచుకోవడం జరిగిందన్నారు. సంపత్ అత్యంతపేదకుటుంబీకుడైన ఎక్కడా నిరుత్సాహ పడకుండా 24 గ్రౌండ్లో నిరంతరం సాధన చేస్తూ కొన్ని గవర్నమెంట్ స్కూళ్లలో కోచింగ్ ఇస్తూ పట్టువదలని భట్టి విక్రమార్కుడిలా తాను ఏప్రిల్ 26న, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన,పోటీలలో 1212 మంది పాల్గొనగా గిన్నిస్ రికార్డు సాధించడం మామూలు విషయం కాదాని అన్నారు. ప్రభుత్వం సహకారం అందించాలని ఇట్లాంటి వారి పట్ల ఈ జిల్లా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి ప్రోత్సాహం అందించేవిధంగాచూడాలని వారు కోరారు. ఈ ఈగ్రౌండ్లో ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ కొరకు అనేకమంది ప్రాక్టీస్ చేస్తారని, ప్రతి ఒక్కరూ తమఆరోగ్యాన్నికాపాడుకునేందుకువాకింగ్,కిరావల సిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో,ఎస్ ఐ సారంగపాణి, శంకర్ బాబు రిటైర్డ్ ఆర్మీలు రామ్మోహన్ సింగ్ సిహెచ్ రవి లక్ష్మీనారాయణ నరేందర్ శంకర్ ఎండి ఖాదర్, కాజా మహబూబ్, రాజలింగు రాజ కొమురయ్య సంపత్ కిరణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## వ్యర్థ నీరు తాగి 19 మేకలు మృతి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 16:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పారిశ్రామిక వ్యర్థాలు మూగజీవాల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ రామ్‌నగర్‌కు చెందిన రాచకొండ రాములుకు చెందిన 19 మేకలు విషపు నీరు తాగి ఆదివారం తెల్లవారుజామున మృత్యువాత పడ్డాయి. శనివారం అడవిలో మేత ముగించుకుని వస్తుండగా, సింగరేణి ఎక్స్ ప్లోజివ్ ఎస్ఎంఎస్ ప్లాంట్ సమీపంలోని వాగులో లీకైన రసాయన వ్యర్థ జలాలను తాగడమే దీనికి కారణమని బాధితుడు తెలిపారు. నోటి నుండి తెల్లటి నురుగులు కక్కుతూ రూ. 2 లక్షల విలువైన జీవాలు చనిపోవడంతో ఆ పేద కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.ఎస్ఎంఎస్ ప్లాంట్ యాజమాన్యం నిబంధనల ప్రకారం వ్యర్థాలను శుద్ధి చేయకుండా వాగులోకి వదలడం వల్లే ఈ ఘోరం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు. గతంలోనూ కూనవరం రైల్వే గేట్ వద్ద మిర్యాల ఇషాక్‌కు చెందిన 40, పేరిక సాయికి చెందిన 30 మేకలతో పాటు పలు గేదెలు ఇదే రసాయన నీటి వల్ల ప్రాణాలు కోల్పోయాయి. ప్లాంట్ నిర్లక్ష్యం వల్ల తరచూ జీవాలు మృత్యువాత పడుతున్నా అధికారులు పట్టించుకోవట్లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సర్వస్వం కోల్పోయిన రాములు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని, రసాయన వ్యర్థాలు వాగులో కలవకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# 20న నిరుద్యోగ సమస్యపై మహాధర్నా

**తల్లాడ, ఆగస్టు 16: ప్రభాత వార్త**

నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. తల్లాడలోని దొడ్డ కృష్ణయ్య భవన్‌లో సీపీఎం తల్లాడ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాదినేని రమేష్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ దేశానికి వెన్నెముకగా నిలిచే యువతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు.లక్షల రూపాయలు ఖర్చు చేసి, సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతున్న యువత భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారని, అయితే ప్రభుత్వాలు




వారి ఆశలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి, ఉద్యోగాలు లభించేంత వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5,000 నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు.యువజన, ఉద్యోగ, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 20వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాకు ఖమ్మం జిల్లాలోని యువతీ యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, చల్ల నాగేశ్వరరావు, శీలం పకీరమ్మ, మన్నేపల్లి రామారావు, సత్తెనపల్లి నరేష్, రాజబోయిన సైదులు కట్ట దర్గయ్య ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పెంటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు



**కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సరికొండ పెంటయ్య కుటుంబాన్ని కామేపల్లి ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు ఆదివారం పరామర్శించారు.పెం టయ్య మాతృమూర్తి సీతమ్మ ఇటీవల మృతి చెందటంతో వారు పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆమె దశదినకర్మకు క్వింటా బియ్యం ను యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లు వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు మొండ్రు పుల్లయ్య, కొర్ర వీరన్న, అమిరిబోయిన తిరపయ్య, సిలివేరు కోటేశ్వరరావు, ముప్పాల వీరస్వామి, సయ్యద్ పాషా, ఎన్.వీరన్న, మేకల గోపి, వర్ల ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో

**తల్లాడ ఆగస్టు 16: ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సోమవారం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు విజ్ఞప్తి చేశారు 17 తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఈ మేరకు అన్ని ఏర్పాట్ల కు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణిలో వ్యక్తిగత సమస్యలు భూమి మరియు నివాస సమస్యలు సామాజిక సంక్షేమ పథకాలు తాగునీరు కాలువల



రహదారులు వ్యవసాయం తదితర సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించారు మండల స్పెషల్ ఆఫీసర్ గా మత్స్యశాఖ ఏడి రానున్నారని తెలిపారు నిన్నటి వరకు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి హాజరైన అధికారులు అర్జీల కోసం ఎదురు చూడగా వచ్చిన దరఖాస్తుల సమస్య పరిష్కారాలు మండల స్థాయిలో లేకపోవడంతో బిక్క మొహంతో వెళ్లిన బాధితులు ప్రజావాణి ద్వారా స్వీకరించే దరఖాస్తులకు విస్తృత ప్రచారం చేసి ఏమి సాధిస్తారు వేచి చూడాల్సి ఉంది తాసిల్దార్ కార్యాలయానికి బదులు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసే కార్యక్రమం కొత్త సీసాలో పాత సార చందంగా ఉందని ఓ అధికారి వ్యాఖ్యానించారు

# లక్ష్మయ్యకు ఆదివాసీ స్టీరింగ్ కమిటీ ఆర్థిక సాయం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో భాగంగా జెండా కర్రలు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతికి తీవ్ర గాయాలైన కుంజ లక్ష్మయ్యను ఆదివాసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల కోసం కమిటీ తరఫున రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఎలాంటి కష్టం వచ్చినా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ వర్స. లక్ష్మన్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువైన ప్రజావాణి

**నేటి నుండి మండల స్థాయిలో నిర్వహణ**

**23 శాఖల అధికారులు హాజరుకావాలని ఆదేశాలు**

**ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహణ**

**మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి**

**ఎంపీడీవోలకు శిక్షణ ఫిర్యాదులు ఆన్లైన్ చేయనున్న అధికారులు**

*ప్రభాతవార్త, నడిగూడెం*

మండల కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పటికీ కొన్ని సమస్యలు పరిష్కారం కావడం లేదు. సమస్యల పరిష్కారానికి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నారు. గ్రామాల నుండి ప్రజలు అక్కడికి వెళ్లి సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను అందజేస్తున్నారు. వెంటనే కలెక్టర్లు ఆయా జిల్లాల శాఖల అధికారులకు పంపుతున్నారు. తిరిగి అక్కడ నుండి మండల కేంద్రాల్లోని సంబంధిత ఫిర్యాదులు పరిష్కారం నిమిత్తం సిఫారసు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సమస్యలు వెంటనే పరిష్కారం చేసేలా దూర భారం కాకుండా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. నేటి నుండి ప్రతి సోమవారము మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది. ఈ మేరకు అధికారులు సిద్ధమయ్యారు. ఈనెల 13న హైదరాబాదులో మండల పరిషత్ అధికారులకు ప్రజావాణి కార్యక్రమం నిర్వాణలో భాగంగా ఒకరోజు శిక్షణ కూడా ఇచ్చారు. ఏ విధంగా నిర్వహించాలో ఏ ఏ శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలో సూచించారు. 23 శాఖల అధికారులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే ఆయా శాఖల అధికారులకు అందజేస్తారు. అంతేకాకుండా అక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన ఫిర్యాదులను ఆన్లైన్ చేస్తారు. మండల పరిషత్, తాసిల్దార్, ఎంపీ ఓ, మండల వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, పశువైద్యాధికారి, మత్స్యశాఖ అధికారి, ఎంఈఓ, వైద్య అధికారి, సిడిపిఓ, మండల సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ వెల్ఫేర్ ఎక్స్టెన్షన్ అధికారి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి, డిప్యూటీ తాసిల్దార్, మండల గృహ నిర్మాణ శాఖ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఫారెస్ట్, మున్సిపల్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. ఆయా మండల కేంద్రాల్లో మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుంది. ఇంతకుముందు జిల్లా కేంద్రానికి వెళ్లి ప్రజావాణిలో పాల్గొని ఫిర్యాదులు అందజేయాలంటే ఎంతోమంది ఇబ్బందులకు గురయ్యారు. సరైన రవాణా సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ప్రస్తుతం మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహిస్తూ ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల పలువురు హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజావాణి ప్రజలకు చేరువ కావడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేస్తే పరిష్కారం కాకపోతే వెంటనే మండల కేంద్రాలకు వచ్చి అధికారులను అడిగే అవకాశం కలుగుతుంది. ప్రజావాణిలో కూడా మండల స్థాయిలో సమస్యలు పేరుకుపోతున్నాయి. వాటిని వెంటనే పరిష్కరించేందుకు మంచి అవకాశం కలిగింది. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త*

రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకుంది. కాజీపేట్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్తు గుర్తు తెలియని రైలు బండి వంగపల్లి భువనగిరి రైల్వే స్టేషన్ల మధ్య సుమారు రెండు గంటల ప్రాంతాన ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి (45 ) తీవ్రంగా గాయపడి తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మరణించినట్లుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడి వంటిపై నీలం రంగు షర్టు, బూడిద రంగు ప్యాంటు ధరించి నట్లు తెలిపారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపరిచినట్టు తెలిపారు.ఆచూకీ తెలిసినవారు రైల్వే పోలీస్ భువనగిరి ఇంచార్జ్ జె. కృష్ణారావు సంప్రదించాలని కోరారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు రాజ్యాంగ బద్ధంగా హక్కు కల్పించి అమలు చేయాలి

*దమ్మపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త:*

కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు రాష్ట్రంలో నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఈ పథకాలను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా హక్కు కల్పించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం మండల



కమిటీ సమావేశం బత్తుల శ్రీను అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష్యం వల్ల కళ్యాణ లక్ష్మి పథకం విషయంలో హైకోర్టు తీర్పు వెలువడిందని, కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఇప్పటికే నిలిచిపోవడం వలన పెట్టుకున్న దరఖాస్తులకు పేమెంట్ విడుదల కాక లబ్ధిదారులు ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు అమలు జరుగుతున్న ఈ పథకాలకు ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాజ్యాంగబద్ధ హక్కు కల్పించి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని, ఎన్నికల హామీ మేరకు ఈ పథకాలకు డబ్బులు పెంచి తులం బంగారం ఇవ్వాలని పేదలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, మండల నాయకులు కౌలూరి రామకృష్ణ, సత్యవతి, విక్రమ్, శ్రీదేవి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, ఆగష్టు 16 (ప్రభాత వార్త):*

అడ్డగూడూరు పట్టణంలోని పలువురు మృతుల కుటుంబాలను ఆదివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాలెంల మల్లిస్వామి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కుర్మిల్లా యాదగిరి, అలాగే గుండెపోటుతో మృతి చెందగా మృతుల కుటుంబాలను పరామర్శించి వారి



కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని గాదరి కిశోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ సర్పంచ్ బెలెంల త్రివేణి దుర్గయ్య, టౌన్ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, చిత్తలూరి నరేష్, కడారి సైదులు, కుక్కునూరి వెంకట్ రెడ్డి, గజ్జెల్లి రవి, గుడెపు పరమేష్ ,బొడ్డుగూడెం సర్పంచ్ చుక్క బాబు, ఉపసర్పంచ్ సోలిపురం నవీన్, వేంపల్ల నర్సి రెడ్డి, గుడెపు మహేష్, చుక్క సందీప్, బాలెంల అవినాష్ బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బోనాల పండుగ

*అడ్డగూడూరు, ఆగష్టు 16 (ప్రభాత వార్త):*

అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మంకాళమ్మ, మారమ్మ, పాపమ్మ దేవతలకు మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను సమర్పించారు.డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..గ్రామ సర్పంచ్ మందుల రేణుక కిరణ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## దామోదర్ రావు ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం

*దమ్మపేట రూరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త :*

జడ్.పి.హెచ్.ఎస్ నాగుపల్లి పాఠశాలలో పదో తరగతి లో టాపర్ గా నిలిచి బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన మేక మన్విత కు దొడ్డ



దామోదర రావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేశారు. దాని ద్వారా వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మొదటి స్థానం సాధించిన వారికి దొడ్డ దామోదర్ రావు ట్రస్టు ద్వారా వారికి బహుమతిగా అందించనున్నట్లు పాఠశాల యాజమాన్యానికి ట్రస్ట్ నిర్వాహకులు దొడ్డ నరేష్, శిరీష, శ్రీనివాస్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, సిబ్బంది, గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు

*దమ్మపేట, ఆగష్టు 16 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి ఖమ్మం జిల్లా



సీనియర్ నాయకులు పలువురు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల నివాసంలో ఉదయం సమయంలో కలుసుకున్న నాయకులు ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు ప్రాంత రైతులు తుమ్మల అభిమానులు మంత్రి తుమ్మలని కలిసి ఆ మండలంలో ఉన్న కాలువ సమస్యలను మంత్రి తుమ్మలకి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గాదే లక్ష్మమ్మకు నాయకుల ఘన నివాళులు

*బీబీనగర్, ఆగష్టు 16 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని లక్ష్మీ దేవి గూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి మాతృమూర్తి గాదే లక్ష్మమ్మ శనివారం సాయంత్రం మృతి చెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూదిమెట్ల బాలరాజ్, చింతల వెంకటేశ్వర్లు రెడ్డి, బొక్క జైపాల్ రెడ్డి ఆదివారం గాదె లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు కొలను దేవేందర్ రెడ్డి, దొంతు శ్రీనివాస రెడ్డి, జక్కి నగేష్ తదితరులు ఉన్నారు.

# వైరా ఆయకట్టు రైతులకు వరి సాగుకు సాగునీరు అందించాలి



**వైరా టౌన్ ఆగస్టు 16 (ప్రభాత వార్త)**

ఆయకట్టు పరిధిలోని రైతులకు వరి సాగుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో సిపిఎం మండల కార్యదర్శి సుంకర సుధాకర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావ్ బాణాల వెంకటేశ్వర్లు సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సుమారు 17వేల500 హెక్టార్ల పరిధిలో వరి సాగు కొనసాగుతుందని ఈ ప్రాంత రైతులకు వరి సాగు ప్రధాన జీవనాధారం అని అన్నారు. వైరా రిజర్వాయర్ ప్రస్తుత నీటిమట్టం 17.5 అడుగులు ఉండగా ప్రభుత్వ అధికారులు వరి సాగుకు నీరు అందించలేమని.వైరా మండల పరిధిలో రైతులు ఇప్పటికే వరి సాగుకు సన్నద్ధమయ్యారని పలుచోట్ల నాట్లు విత్తన జల్లుడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఇప్పుడు సాగునీరు అందించడం లేదని చావు కబురు చల్లగా చెప్పటం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు. సాగునీరు అందించడంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ద్వంద వైఖరి చూపిస్తున్నారని ఈ ప్రాంత రైతుల ఆగ్రహాన్ని త్వరలో వైరా శాసనసభ్యులు చెవి చూస్తారని హెచ్చరిక చేశారు. ప్రజా ప్రతినిధులు సాగునిరిస్తామని హామీ ఇవ్వడం అధికారులు పై అధికారులు సూచనలు పాటిస్తున్నామని సాగునీరు ఇవ్వకుండా అడ్డుపడటం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు వైరా ప్రాంత రైతులపై ఇలాంటి వైఖరి ప్రదర్శిస్తే తాము ఊరుకోమని అఖిలపక్ష నాయకులు ముక్తకంఠంతో కోరుచున్నారు. సీతారామ ప్రాజెక్టు. సీతమ్మధార ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్కు తరలించాల్సి న గోదావరి జిల్లాలను జూలూరుపాడు మండలం వినోబా నగర్ నుండి సత్తుపల్లి లంక సాగరకు ఇతర చెరువులకు సాగు జలాలను తీసుకువెళ్తున్నారని ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ఈ ప్రాంత రైతులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సెగ తప్పదని హెచ్చరించారూ. ఈ ప్రాంత రైతుల కడుపు కొట్టి తుమ్మల తమ ప్రాంతాలకు సాగునీటిని తీసుకువెళ్లడంపై సర్వత్ర ఆగ్రహం రైతులు చేస్తున్నారు ఇప్పటికైనా వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో రైతులకు వరి సాగుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో సోమవారం స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మాస్ కార్యదర్శి నాగులు మీరా లాల్ అహ్మద్, తోట నాగేశ్వరరావు, మద్దెల రవి, బట్ట భద్రయ్య, మరికంటి శివ, ఏదినూరి శ్రీను, షేక్ సైదా, చింతయ్య, మాడపాటి మల్లికార్జున్, షేక్ నాగులు మీరా, కొత్త వెంకటేశ్వరరావు, అప్పంసురేష, కొంగర సుధాకర్, చింతమాల బుజ్జి, షేక్ నాగుల్ పాషా, బాణాల వెంకటేశ్వరరావు, తిరుపతి శ్రీను, ఒర్చు రవి, వల్లపు రాంబాబు, వేముల శివకృష్ణ, తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన.



**కారేపల్లి 16 ప్రభాతవార్త**

సింగరేణి మండలంలో మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పలు కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ముందుగా వెంక టీయా తండా వెళ్లి ఇటీవల ఫారెస్ట్ అధికారి బానో త్ నవీన్ కుటుంబానికి సందర్శించి నవీన్ తండ్రి మాజీ ఎంపీపీ బానోత్ దేవుల నాయక్ ను ఓదార్చారు. నవీన్ సతీమణి,పిల్లలతో కాసేపు మాట్లాడి మన ధైర్యం చెప్పారు. అనంతరం చిన్న కట్టుగూడెం గ్రామానికి చెందిన దిశ కమిటీ సభ్యుడు లకవత్ లక్ష్మణ్, జర్నలిస్ట్ రాము నాయనమ్మ ఇటీవల మృతి చెందారు.దశదిన కార్యక్రమానికి హాజరై అంజి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్ ధారావత్ మంగీలాల్, ఆడప పుల్లారావు, మాజీ సర్పంచ్ బానోత్ శంకర్, భగవాన్ దాస్, వాంకుడోత్ కృష్ణ, నాయకులు అజ్మీర వీరన్న, డాక్టర్ బాబులాల్, గోపాల్. గూగుల్ త్ నవీన్. యుగంధర్. రవి. బానోత్ చక్రం. మాజీ ఎంపిటిసి లాలు. బుచ్చిరాం గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సెపక్‌తక్రా(లెగ్ వాలీబాల్) అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ కాప మురళీకృష్ణ




**వైరా టౌన్ ఆగస్టు 16 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని డాక్టర్ కాప మురళీకృష్ణ సెపక్‌తక్రా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని 2026-2030 సంవత్సరాలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక వైరా మున్సిపల్ కమిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తెలంగాణ స్టేట్ సెపక్‌తక్రా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వై. బుచ్చి రామరావు నూతనకార్య వర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులు డాక్టర్ .కాపామురళీకృష్ణ ఉపాధ్యక్షులుగా వుంద్రు శ్యాంబాబు శీలం శ్రీవిద్యపి. రమణ తోటకూర శ్రీకాంత్ అసోసియేట్ ఉపాధ్యక్షులు:డా. నెహాల్ అరుణపల్లి అనిల్ ప్రధాన కార్యదర్శి:డా. పులి మధు కోశాధికారి:పి. సతీష్ఆర్గనైజింగ్ సెక్రటరీ:జంగాలకోటేశ్వరరావుజాయింట్ సెక్రటరీలుడా. పి.రఘువర న్ పేరిపల్లి శ్రీను కే. శివకృష్ణ రోజ అడ్వైజర్లుగా పువ్వాళ్ళ రాము బిక్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు:ఎన్. అనుషా ఇల్లందు బి. ఆమని వి. త్రినాథ్ బి. పవన్ జే. గోపాలకృష్ణ కొల్లూరుసి. సురేందర్ రాహుల్ 2026-2030 నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమం తెలంగాణ స్టేట్ అబ్జర్వర్‌గా కే. భాస్కర్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్‌గా క్రిస్టోఫర్ బాబు , ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీపర్యవేక్షణలోనిర్వహించారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సెపక్‌తక్రా క్రీడాకారులు, క్రీడాభిమానులు, నిర్వాహకులు మరియు ఖమ్మం జిల్లా ప్రజలు అభినందనలు తెలియజేశారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో సెపక్‌తక్రా క్రీడ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## మండలానికి సీతారామ ప్రాజెక్టు నీరు అందించాలి



**కామేపల్లి,ఆగస్టు 16 ప్రభాతవార్త :**

సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరుకు నీరు అందించే కాలువ పనులు నిలిపివేసి ఏళ్ల తరబడి భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం రైతులను అయోమయంకు గురి చేస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య, కామేపల్లి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, ఏన్కూర్ మండల అధ్యక్షులు జనార్దన్ లు అన్నారు. కామేపల్లి మండలం తాళ్ళ గూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు కాలువకు భూమి ఇచ్చిన రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కామేపల్లి మండలంలో భూ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని నష్టపరిహారం సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.లేని యెడల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నేడు ప్రజావాణి

**కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ధరావత్ సోంలాల్ ఆదివారం తెలిపారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికై ప్ర తిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు.మండల ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కో రారు.ప్రతి సోమవారం నిర్వహించనున్న ప్రజా వాణి కార్యక్రమం విజయవంతం కోరుతూ విస్తృత ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందన్నా రు.కార్యక్రమం నిర్వాణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వెల్లడించా రు.అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని కోరారు.

## పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యం



**కారేపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని పేరు పల్లి గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు లు అన్నారు.ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి ఎంపీ నిధుల నుండి రూ.4.50 లక్షల మంజూరుతో పేరుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల నాగేశ్వర్‌రావు ప్రత్యేక చొరవతో ఈ సీసీ రోడ్డు మంజూరు కాగా, పేరుపల్లి గ్రామంలోని తెల్లగొర్ల పిచ్చయ్య ఇంటి నుండి చింతిరాల సుశీలమ్మ ఇంటి వరకు నిర్మించనున్న రోడ్డుకు గ్రామ సర్పంచ్ బాణోత్ పద్మావతి చేతుల మీదుగా పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పద్మావతి కాంగ్రెస్ సీనియర్ నేత మల్లెల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. పంచాయతీలో అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు నిధులు మంజూరు చేసిన ఎంపీ కి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ దోమల నివారణ మందులు స్ప్రే చేసినట్లు తెలిపారు. మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ ఎంశ్రీనివాసరావు, వార్డు మెంబర్ బాణోత్ వీరభద్రు, పులకాని.సత్తిరెడ్డి,మేడ.వెంకన్న,మాజీ గుడి చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, బుడిగ .సత్యనారాయణ,తెల్లగొర్ల పిచ్చయ్య, బండారు రామకోటి, బండారు శ్రీనివాసరావు, కాలపాక . వెంకటేశ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బండారు మురళి, తెల్లగొర్ల భద్రి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మీటింగ్‌ను హోరెత్తించిన పసర మహిళలు

### 7 వివో సంఘాల నుంచి భారీ తరలింపు

### పసర మహిళల శక్తి ప్రదర్శన...

### స్వయం సహాయక సంఘాలతో సీఎం సభకు కదలింపు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర సీఎం ప్రజా సమావేశం వేదిక పసర గ్రామ మహిళలతో హోరెత్తింది. గోవిందరావుపేట మండలం పసరనుంచి 7 వివో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలు భారీగా తరలివెళ్లారు. వివో స్వర్ణాంజలి సరోజన, శ్రావాంజలి యమునా, వెన్నెల విజయశ్రీ, రత్నాంజలి రమణమ్మ, శ్వేతాంజలి రవళి, మంజునాథ నాగమణి, లితాంజలి బచ్చమ్మ నేతృత్వంలో మహిళలు ర్యాలీగా బయలుదేరి సభకు చేరుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, సంక్షేమ పథకాలతో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నామంటూ మహిళలు నినాదాలు చేశారు. "మహిళా సంక్షేమే మా లక్ష్యం" అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గ్రామం నుంచి ఇంత పెద్ద ఎత్తున మహిళలు తరలిరావడంతో సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వయం సహాయక సంఘాల బలాన్ని, మహిళల ఐక్యతను పస్రా మహిళలు సీఎం సభలో చాటి చెప్పారు. సభలో మాట్లాడిన సీఎం... మహిళా సంఘాల కృషిని అభినందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే పునాది అని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పస్రా గ్రామ పెద్దలు, వివో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైభవంగా పసరరాంపూర్‌లో బోనాలు

### భక్తి పూనకాలతో అమ్మవారికి బోనాలు

### విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవం

### గ్రామ సుభిక్షత కోసం భక్తుల మొక్కులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** శ్రావణ మాసంఆదివారం పసర, నాగారం, రాంపూర్ గ్రామాలు భక్తి శోభతో కళకళలాడాయి. అభ్యుదయ కాలనీలో బోనాల పండుగ ఘనంగా, వైభవంగా జరిగింది. గ్రామ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని వేప కొమ్మలు, రంగురంగుల పతాకాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాంపూర్ విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఈ బోనాల ఉత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తొలి బోనంతో పులకించిన భక్తి ,సాంప్రదాయం ప్రకారం పసర నాగారం పోచమ్మ ఆలయంలో తొలి బోనాన్ని ఊట్కూరి సుధాకర్, సుమలత దంపతులు సమర్పించారు. అదేవిధంగా అభ్యుదయ కాలనీ పోచమ్మ గుడిలో తొలి బోనం నైవేద్యాన్ని ఊట్కూరి నరసయ్య, కవిత దంపతులు అమ్మవారికి నివేదించారు. డీజే చప్పుళ్లు, డప్పుల మోత, కోలాటాలు, సంప్రదాయ నృత్యాల నడుమ తొలి బోనం ఊరేగింపు సాగింది. భక్తుల భక్తి పూనకాలు, జై బోనాల నినాదాలతో గ్రామమంతా మారుమోగింది. అనంతరం గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. పసుపు, కుంకుమ, కొత్త చీరలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారి చల్లని చూపు కోసం ప్రార్థనలు రామాలయ కమిటీ సభ్యులు భక్తులకు తాగునీరు, ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డప్పుల మోతతో పసర వీధులన్నీ జాతరను తలపించాయి. ఈ సందర్భంగా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఒక్కటై "తల్లీ పోచమ్మ... మా గ్రామాన్ని చల్లగా చూడు తల్లీ. రైతులకు మంచి పంటలు ఇవ్వు. ఊరిలో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడు" అని మనస్ఫూర్తిగా మొక్కుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో సుభిక్షత, శాంతి వెల్లివిరియాలని కోరుకున్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన బాడిశ నాగ రమేష్

మంగపేట ఆగష్టు16, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని దోమెడ గ్రామంలో బిజ్జ మల్లేష్ నవ్య దంపతుల కుమారుడు రేవంత్ (12) ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో చనిపోయాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకుని ఆదివారం వారి కుటుంబాన్ని శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాడిశ నాగ రమేష్ అనారోగ్యం తో చనిపోయిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు స్థానికుల ద్వారా విషయం తెలుసుకుని ఆదివారం వారి కుటుంబాన్ని శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాడిశ నాగ రమేష్ తల్లి తండ్రులను కలవగా బాలుడి తల్లితండ్రులు మాట్లాడుతూ అల్లారుముద్దుగా పెరిగిన ఒక్కగానొక్క కొడుకని, వైద్యానికి ఎన్నో హాస్పిటల్స్ చుట్టూ తిరిగి, ఉన్నదంతా ఖర్చు పెట్టిన కొడుకు దక్కలేదని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు కొడుకు దక్కలేదని అప్పుల పాలయ్యామని కూలి కి వెళ్తే పూట గడవని పరిస్థితి వుందని బాధితులు వాపోయాయరు. వారి పరిస్థితి కి చలించి పోయి రూపాయలు ఐదు వేల సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు .సందర్భం గా బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ ఒక్క గానొక్క కొడుకు చనిపోవడం చాలా బాధాకరం అని, ధైర్యం గా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చాడు. కార్యక్రమం లో దోమెడ మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు కొమరం లక్ష్మయ్య, గ్రామ పెద్ద మేకల పుల్లారావు, అకినేపల్లి మల్లారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు రూప భద్రయ్య, నిమ్మగూడెం బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కొమరం పుల్లారావు, నాయ కులు గొప్ప చంద్రకాంత్, జాడి నర్సింహారావు, మునిగేలా మహేష్, మండల సంతోష్, ఇందారపు రమేష్, మంచెర్ల వంశీ, ఓదెల సుధీర్, సతీష్, డీజే వెంకట్, కొమరం నాగేశ్వర్ రావు, కొమరం తిలక్, సూరజ్, బొమ్మల ముఖేష్, ఇల్లెందుల లక్ష్మణ్ ,మడకం రమేష్ , మండల సాయి సోషల్ మీడియా వారియర్ బోడ ప్రసాద్, మునిగేలా నరేష్ పాల్గొన్నారు

# వాజేడు లో ఉచిత ఫిజియోథెరపీ సేవలు







**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఉచిత ఫిజియో థెరపీ శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. బొగత జలపాతం అందాలను చూడటానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఈ ప్రాంతం సుపరిచితం. అయితే, ఈ అందాల వెనుక జీవిస్తున్న ప్రజల ఆరోగ్యానికి కూడా తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో శ్రీ రాఘవాస్ ఫిజియో క్లినిక్, హైదరాబాద్, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం సహకారంతో ప్రత్యేక నొప్పి ఉపశమన ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. వాజేడు మండలంలోని 17 పంచాయతీ ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మెడ నొప్పి, నడుము నొప్పి, మోకాళ్ల నొప్పి, భుజం నొప్పి తదితర సమస్యలకు చికిత్స పొందారు. ఫిజియోథెరపీ చికిత్సా సెషన్లతో పాటు, నొప్పిని నియంత్రించుకోవడం, సరైన వ్యాయామాలు చేయడం, ఇంటి వద్ద స్వీయ నిర్వహణపై అవగాహన కల్పించారు. చికిత్సతో ఉపశమనం పొందిన ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలో ఫిజియోథెరపీ విద్యను అభ్యసించిన డాక్టర్ రాజారాం మరియు శ్రీ రాఘవాస్ ఫిజియో క్లినిక్ నిపుణుల బృందం ఈ సేవలను అందించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ, ఎస్సీ , ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చొల్లేటి కిరణ్ , సంఘం తరఫున రాష్ట్ర నాయకులు పడకంటి అనురాగ్ సహకారం అందించారు. క్యాంపు ఏర్పాట్లు, ప్రజల సమన్వయం మరియు ఆతిథ్యంలో గ్రామ సర్పంచ్ స్వరూప నానా బాబు అందించిన సహకారం విశేషంగా నిలిచిందని నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రజలకు నొప్పి ఉపశమనం మరియు ఫిజియోథెరపీ సేవలను అందించేందుకు శ్రీ రాఘవాస్ ఫిజియో క్లినిక్ ఆధ్వర్యంలో ఇటువంటి గ్రామీణ నొప్పి ఉపశమన ఫిజియోథెరపీ శిబిరాల పరంపరను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




# నేడు కల్లూరులోని రైతు వేదిక నందు ప్రజావాణి కార్యక్రమం

కల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవా ర్త



కల్లూరు లో సోమవారం ఉదయం 10:30 నుంచి 1:00 వరకు కల్లూరు లోని రైతు వేదిక నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు మండల స్థాయిలోని 23 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజల యొక్క ఆర్జీలకు సమస్యలకు పరిష్కారాలు వచ్చిన వినతులను ప్రజావాణి పోర్టల్ నందు నమోదు చేసి జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర స్థాయిలో వారికి పంపించి అట్టి అధికారులు పరిశీలిస్తారని ఇకనుండి జిల్లా ప్రజావాణి కి వెళ్లే అవసరం తప్పుతుందని కనుక ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు సంబంధిత అధికారులు తప్పనిసరిగా సమయ పాలనలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# గిరిజనుడికి ఆర్థిక సహాయం అందించిన వద్ది శ్రీనాథ్

### మానవత్వాన్ని చాటిన శ్రీనాద్..

**వెంకటాపురం,ప్రభాతవార్త** అడవి పై ఆధారపడి అటవీ ఉత్పత్తుల సేకరణలో భాగంగా ఆదివాసీలు నిత్యం అడవికి వెళ్తూ ఉంటారు. అడవిలో దొరికే వెదురు కోసం గుట్టల పైకి వెళ్లి వెదురు తెచ్చి అల్లికలు చేసి జీవనోపాధి పొందుతున్నారు. ఈ క్రమంలో ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణ అటవీ ఉత్పత్తుల కోసం అడవికి వెళ్లి వస్తున్నా క్రమంలో మొవోయిస్టు లు దారిలో పెట్టిన ఐ ఈ డి బాంబు తొక్కి భారీ విస్ఫో టనం జరిగి కాలు మొత్తం తొలిగించడం జరిగింది. బాధితుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందక పోవడం తో ఈ గిరిజన కుటుంబం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. జై పూర్ కృత్రిమ లెగ్ పెడితే తన పనులు తాను చేసుకునే అవకాశం ఉంటుందని బాధితుడు ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. వెంకటాపురం ఎరువుల షాప్ యజమాని వద్ది శ్రీనాద్ బాధితుడు బొగ్గుల కృష్ణ ఇంటికి వెళ్లి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం రామచంద్ర పురం ఉప సర్పంచ్ కంతి శంకర్ గ్రామస్తులు ఉన్నారు,

# చెరువులో 22 ఫీట్ల నీరు...?

**గోవిందరావుపేట: ప్రభాతవార్త**

చెరువులో నీళ్లు కళ్లల్లో నీళ్లు... ఇదీ లక్నవరం ఆయకట్టు రైతుల పరిస్థితి. గోవిందరావుపేట మండలం లక్నవరం చెరువులో ఇప్పటికీ 22 ఫీట్ల నీరు నిల్వ ఉంది. కానీ ఆ నీరు పొలాలకు చేరడం లేదు. నాట్లు వేసి నెల దాటినా వర్షాలు లేక, నీరందక వరి పంటలు ఎండిపోతున్నాయి. ఒక ఎకరాకు 15 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు చేతులు కాల్చు కుంటున్నారు. "అప్పు చేసి పెట్టుబడి పెట్టాం. పంట ఎండిపోతే మేం బతికేది ఎలా.?" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలన్నీ అడవిని తలపిస్తున్నాయి లక్నవరం రాంపూర్ కోట కాలువ, నరసింహా కాల్వ ,శ్రీరాం పతి కాలువల పరిస్థితి చూస్తే అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కడుతుంది. కాలువల నిండా గడ్డి, నాచు, తుంగ, చిన్న చిన్న చెట్లు పెరిగేశాయి. ఏళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో కాలువలు పూర్తిగా పాడైపోయాయి. చెరువులో నీరున్నా విడుదల చేసే దిక్కులేదు. ఒకవేళ విడుదల చేసినా ఈ కాలువల ద్వారా పొలాలకు నీరు చేరదు. వెంటనే స్పందించాలి లక్నవరం ఆయకట్టు రైతులు జిల్లా ప్రజా ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులను కోరుతున్నారు. "చెరువులో నీరుండీ మా పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకుంటారా? వెంటనే నిధులు కేటాయించి కాలువలు బాగుచేయించండి. నీటిని విడుదల చేసి మా బతుకులు కాపాడండి" అని వేడుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల కన్నీళ్లు తుడవాల్సిన అవసరం ఉంది.

# మొక్కలు నాటండి, పర్యావరణాన్ని పరిరక్షించండి

**నేలకొండపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుద్ధారం గ్రామం నందు హరితహారం కార్యక్రమమును నిర్వహించారు. మల్లికార్జున మెడికల్ అధినేత ఒరుగంటి నారాయణరావు మామిడి మొక్కలని ఉచితంగా అందించారు. బుద్ధారం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ నందు తొలుత ఆ గ్రామ సర్పంచ్ మేళ్లచెరువు సత్యం మొక్కలు నాటి హరితహారాన్ని ప్రారంభించారు. అనంతరం, గ్రామ పంచాయతీ సభ్యులకు భక్త రామదాసు



సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, కోశాధికారి దండా రవీంద్రబాబు, హరితహారం చైర్మన్ ఒరుగంటి నారాయణరావు, సభ్యులు గెల్లా జగన్ మోహన్ రావు, ఏటుకూరి వెంకట రామారావు, నంచర్ల దేవిప్రసాద్, పొన్నగాని శ్రీనివాసరావు, జివిఆర్ గుప్తా, యలమద్ది లెనిన్, కొడూరి వెంకటాచారి, ఆరెకట్ల గురవయ్య, ఆరెకట్ల కొండలరావు, షేక్ ఖాసిం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాలు



**ఆళ్లపల్లి16 ఆగష్టు ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో ఆదివారం శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల పండుగకు కుటుంబ సభ్యులు మహిళలు ఒక్కపొద్దులతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం వండుకొని బోనాలు ఎత్తుకొని డీజే సౌండ్ సిస్టంతో మేళతాళాలతో డప్పు సప్పుల మధ్య అధిక సంఖ్యలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి పసుపు కుంకుమలు నైవేద్యం మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల వేడుకల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. డప్పుచప్పుళ్లు, మేళతాళాలు, భక్తుల సందడి మధ్య అమ్మవారి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి.ప్రతి ఏడాది నిర్వహించే ముత్యాలమ్మ బోనాలను గ్రామ ప్రజలు ఐక్యంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ బోనాల పండుగకు డిజె సౌండ్ సిస్టం ఏర్పాటు చేసిన స్థానిక సర్పంచ్ సుతారి రమాదేవి ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ భక్తులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల పరిషత్ లో ప్రజావాణి.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు

**కూసుమంచి , ఆగస్టు16 (ప్రభాతవార్త ) :**



మండలంలోని గ్రామాల నుండి అర్జీలు సమర్పించే ప్రజల సౌకర్యార్థం ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశ్యంతో నేటి నుండి (ఆగస్టు 17వ తేదీ నుంచి) ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ జస్వంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని ఎంపీడీఓ తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలోని ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తులు మండల స్థాయిలోనే ప్రజావాణి ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## టేకుల తండా లో ఘనంగా తీజ్ వేడుకలు సాంప్రదాయబద్ధంగా గిరిజనులు పూజలు



**కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండాలో తీజ్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు వేడుకలను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం వర్ధిల్లాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు మొక్కులను కూడా చెల్లించుకున్నారు.ప్రకృతిని పూజించారు.



ఆత్మీయ బంధాలను పరిరక్షించారు.గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను, ఐక్యతను తీజ్ వేడుకల ద్వారా చాటిచెప్పారు.ఘనంగా నిర్వ హించిన ఈ వేడుకల్లో సర్పంచ్ జరపల రెడ్డి, ఉప సర్పంచ్ లకావత్ నంద, సపావట్ చిన్న, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సపావట్ కోటేశ్వరరావు , ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ లకావత్ మాన్సింగ్,గ్రామస్తులు, యువకులు, గ్రామ పెద్దలు, గిరిజన యువతు లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దామోదర్ రావు ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం



**దమ్మపేట రూరల్ ఆగస్టు 16 ప్రభాతవార్త :**

జడ్.పి.హెచ్.ఎస్ నాగుపల్లి పాఠశాలలో పదో తరగతి లో టాపర్ గా నిలిచి బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన మేక మన్విత కు దొడ్డ దామోదర రావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేశారు. దాని ద్వారా వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మొదటి స్థానం సాధించిన వారికి దొడ్డ దామోదర్ రావు ట్రస్టు ద్వారా వారికి బహుమతిగా అందించనున్నట్లు పాఠశాల యాజమాన్యానికి ట్రస్ట్ నిర్వాహకులు దొడ్డ నరేష్, శిరీష, శ్రీనివాస్ లు తెలియజేశారు. ట్రస్ట్ నిర్వాహకులకు ప్రధానోపాధ్యాయురాలు సరళ, సిబ్బంది, కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఆత్మగౌరవం కోసం మరో పోరాటంకు సిద్ధం కావాలి

### తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం



**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం మరో పోరాటంకు సిద్ధం కావాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల లోని ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం, నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఆత్మబలిదానాలు చేశారని చెప్పారు. కానీ నేడు వారి బలిదానాలకు విలువ లేకుండా పోతుందన్నారు. తెలంగాణ కోసం బలిదానమైన అమరవీరుల ఆశించిన లక్ష్యం నేరవేరటం లేదన్నారు. అమరవీరుల త్యాగాల ను విస్మరించిందన్నారు. నిధులు, నియమాకాలు మరిచిపోయారన్నారు. మాట తప్పిన ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు కార్యచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవంను కాపాడుకునేందుకు మరో ఉద్యమంకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన చెప్పారు. టీజేఏసీ ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా ఐక్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీజేఏసీ ని పటిష్టం చేసేందుకు తొలుత డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే జిల్లా సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టీజేఏసీ నాయకులు గాదరి వెంకన్న, జీ.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో యర్రయ్యకు అవార్డు



**నేలకొండపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్యకు ఖిఉత్తమ ఎంపీడీవోఖి అవార్డు లభించింది. ఖమ్మం నగరం లోని పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన దేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. నేలకొండపల్లి మండలం నందు ప్రజలకు సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా విశేషంగా కృషి చేసినందుకు గాను ఎంపీడీవో యం.యర్రయ్యకు ఈ అవార్డు లభించింది. తనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డుతో మరింత బాధ్యతాయుతంగా పని చేస్తానని స్థానిక ఎంపీడీవో యం. యర్రయ్య తెలిపారు. ఎంపీడీవో యం.యర్రయ్యకు ఉత్తమ ఎంపీడీవో అవార్డు లభించడం పట్ల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు,

# మండల కేంద్రాల్లో ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

-ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి నిర్వహణ

-మండల ప్రజల సమస్యలు, దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి



**కలెక్టరేట్ ఆగస్టు 16 (ప్రభాతవార్త):** గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు సమర్పించే ప్రజల సౌకర్యార్థం ప్రజల సమస్యలను మండల స్థాయిలో తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశంతో నేటి నుండి (ఆగస్టు 17వ తేదీ సోమవారం) ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణితో పాటు, ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఆయా మండలాల ప్రజలు తమ సమస్యలను, వినతులను దరఖాస్తులను మండల స్థాయిలోనే ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు, పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా, మండల స్థాయిలోనే ప్రజావాణి ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చునని కలెక్టర్ తెలియజేశారు. మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసిన కలప అక్రమదారులు అరెస్ట్

-ఏసీపీ సిసియస్

**ఖమ్మం క్రైమ్,ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ఫారెస్ట్ అధికారులు జారీ చేసిన అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసి కలప అక్రమ రవాణా చేసిన ఇద్దరు నిందుతులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లో ఖమ్మం ఫారెస్ట్ రేంజర్ ఫిర్యాదు మేరకు ఖమ్మం సిసియస్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఏసిపి మహమ్మద్ సర్వర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్ గౌడ్ దర్యాప్తు చేసి నిందితులను ఆదివారం అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. కేసు వివరాలు ప్రకారం...నల్ల తుమ్మ కర్ర సరఫరా కోసం ఖమ్మం ఫారెస్ట్ కార్యాలయం నుండి వేరే ప్రైవేట్ వ్యక్తుల పేరు మీద అనుమతి పత్రాలను తీసుకోని దానిని టాంపరింగ్ చేసి సంద్ర కర్రగా పేరు మార్చి, చుట్టు పక్కల గ్రామాలైన అయ్యగారూపల్లి, కురవి, సీరోలు, కంపెళ్ళి, మహబూబాబాద్ ప్రాంతాల్లో నుండి సంద్ర చెట్లను నరికి ఇట్టి నకిలీ పర్మిషన్ పేరుతో విజయవాడకు చెందిన రాధే శ్యామ్‌కు విక్రయించిన సూర్యాపేట జిల్లా, మోతే మండలం, గోప్యతండాకు చెందిన కర్ర వ్యాపారి కొర్ర శివతో పాటు రాధే శ్యామ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడు కొర్ర శివపై వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో కూడా ఫారెస్ట్ కేసులు నమోదు అయినట్లు విచారణలో తెలిందని తెలిపారు. రాధే శ్యామ్ అనే వ్యక్తి ఇట్టి కర్రను మధ్య ప్రదేశ్ లోని జాబువా పట్టణంలోని ఏఎం ఎంటర్ప్రైజెస్ అబ్దుల్ రహేమాన్‌కు సరఫరా చేశారని, మధ్య ప్రదేశ్ లో ఇట్టి కర్రను పాన్ మసాలాలో వాడే కత్తా తయారీలో వాడుతారన్నారు. ఈ విధంగా సుమారు 9 లారీల కర్రకు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ కొనసాగుతుందని ఇతరుల ప్రమేయన్ని గుర్తించి అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసు నందు ప్రతిభ కనబరచిన ఏసీపీ సర్వర్, ఇన్స్పెక్టర్ ఎస్.రాజ్‌కుమార్ గౌడ్, ఎస్సై ఎ. వంశీ కృష్ణ, కానిస్టేబుల్ శ్రీనివాస్, హరి, జానీ, నరింహారావు, సుధీర్, సతీష్, సుందర్, శ్రీధర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభిందించారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

-సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ



**భద్రాచలం, ఆగస్టు 16(ప్రభాతవార్త):** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆగస్టు 17న సోమ వారం నిర్వహించనున్న ప్రజావాణి కార్య క్రమానికి అన్ని శాఖల డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే స్వీకరించి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు.

## గిరిజన దర్బార్‌కు యూనిట్ అధికారులు హాజరు కావాలి

**భద్రాచలం,ఆగస్టు 16 (ప్రభాతవార్త):** ఐటీడీఏ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్‌కు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ పీఓ బి.రాహుల్ సూచించారు. ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగే ఈ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా అందజేయాలని పీఓ సూచించారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.

## గోదావరి మాతకు దివ్య హారతులు

-శ్రావణ శోభలో గోదావరి తీరాన ఆధ్యాత్మిక వైభవం

-హారతులతో పులకించిన భక్తజనం



**భద్రాచలం కల్చరర్,ఆగస్టు 16 (ప్రభాతవార్త):** శ్రావణమాసం శుక్లపక్ష చవితి సందర్భంగా భద్రాచలం గోదావరి కరకట్ట వద్ద ఆదివారం సాయంత్రం గోదావరి మాతకు దివ్య హారతులు వైభవంగా నిర్వహించారు. భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు పురోహితులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో కార్య క్రమం జరిగింది. గణపతి పూజ, దీపోత్స వంతో పాటు గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. శ్రావణ మాసంలో గోదావరి హారతి నిర్వహించడం అత్యంత విశిష్టమైనదని రామ వజ్జల రవి కుమార్ తెలిపారు. వరలక్ష్మీ ్మ, మంగళగౌరీ మాతల అనుగ్రహంతో ప్రజలకు సర్వ సౌభాగ్యాలు, ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షి ంచారు. లోకకల్యాణార్థం ప్రతి ఆదివారం గోదావరి మాతకు హారతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హారతి కార్య క్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. రామ వజ్జల రవికుమార్ దంపతులు, పీవీఎస్ఎన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో పురోహితులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ భూముల పరిరక్షణకు ఉద్యమం

2017లో గుర్తించిన ప్రభుత్వ భూముల వివరాలు వెల్లడించాలి

అర్హులైన ఆదివాసీలు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

19న అక్రమ నిర్మాణం వద్ద ధర్నా: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, గిరిజన సంఘాలు



**భద్రాచలం క్రైమ్, ఆగస్టు 16(ప్రభాతవార్త):** భద్రాచలం పట్టణంలోని జీసీసీకి కేటాయించిన ప్రభుత్వ భూములను కాపాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, ఆదివాసీ గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలోని ఓల్డ్ సర్వే నంబర్ 121లో జీసీసీకి కేటాయించిన భూమిలో కొంత భాగం ఆక్రమణకు గురైందని ఆరోపించారు. ప్రభుత్వ, గిరిజన సంస్థల భూములను పరిరక్షి ంచి భవిష్యత్ తరాలకు అందించాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. గత పదేళ్లకు పైగా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ప్రస్తుతం నిర్మాణాలు చేపట్టే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. జీసీసీ వద్ద భూమికి సంబంధించిన పత్రాలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు అక్రమదారులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్, తహసీల్దార్, పంచాయతీ అధికారులు స్పందించి జీసీసీ భూమిని రక్షించాలని కోరారు. భద్రాచలం పట్టణంలో 2017లో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములపై ఏర్పాటు చేసిన బోర్డులు, గుర్తించిన భూముల వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన ఆదివాసీలు, నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని కోరారు. జీసీసీ భూమిని స్వాధీనం చేసుకుని సంస్థకు అప్పగించడంతో పాటు అక్రమంగా నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే గిరిజన సంఘాలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి, కెచ్చెల కల్పన, గోండు వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, గిరిజన సంఘం వ్యవస్థాపకుడు సోండి వీరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, గిరిజన సంఘం కార్యదర్శి సోడి సావిత్రి, మునిగేల శివప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.